విశాలాంధ్ర కృష్ణా జిల్లా

కోడి పందేలు ఆడితే కఠిన చర్యలు

విశాలాంధ్ర-మచిలీపట్నం : పండుగ సందర్భంగా సబ్ డివిజన్ పరిధిలో ఎవరైనా కోడిపందాలు పేకాట గుండాట వంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని బందరు డీఎస్పి షేక్ మసూమ్ బాషా హెచ్చరించారు. గురువారం స్థానిక డిఎస్పీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరు కుటుంబ సభ్యుల సమక్షంలో సంప్రదాయ పద్ధతిలో పండుగను జరుపుకోవాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు, అసాంఘిక జూద క్రీడలైన కోడి పందాలు, వాటి నిర్వహణకు బరుల సిద్ధం చేయడం, పేకాట, గుండాట, లాటరీ వంటి క్రీడలకు పాల్పడిన, నిర్వహించిన, నిర్వహించే వారికి సహకరించిన చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవు. సంక్రాంతి పండుగ ఎలాంటి కోడి పందెముల కు గాని అనుమతి లేదు. ఎవరైనా ఎటువంటి కార్యక్రమాలు. నిర్వహించిన వారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకొనబడతాయి అన్నారు. ప్రజలు చట్ట వ్యతిరేక జూద కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే డయల్ 100, స్థానిక పోలీస్ స్టేషన్ అధికారులకు తెలియజేయాలని సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అన్నారు.

చింతయ్యకు ఏపీయూడబ్ల్యూజే నేతల పరామర్శ

విశాలాంధ్ర-బంటుమిల్లి : ఇటీవల గుండె శస్త్ర చికిత్స చేయించుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ఇంటికి వచ్చిన ఏపీయూడబ్ల్యూజే సీనియర్ నాయకుడు, బంటుమిల్లి విశాలాంధ్ర రిపోర్టర్ చింతయ్యను కృష్ణాజిల్లా సభ్యత్వ నమోదు పునరుద్ధరణ కమిటీ నాయకులు పరామర్శించారు. బంటుమిల్లిలోని ఆయన స్వగృహానికి వెళ్లిన నాయకులు ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. యూనియన్ పరంగా ఎప్పుడు ఎలాంటి సాయం కావాలన్నా తమదృష్టికి తీసుకురావాలని కోరారు. రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఐవి సుబ్బారావు చందు జనార్ధన్, ఐజేయు నాయకులు అంబటి ఆంజనేయులు చింతయ్య ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసినట్లు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. అలాగే చింతయ్య ఆరోగ్యం పట్ల ఆది నుండి ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో ఇంటికి తిరిగి వచ్చే వరకు అన్ని విధాలా అండగా నిలిచిన బంటుమిల్లి జిల్లా నాయకులు ప్రసాద్, మల్లి, ఎన్టీఆర్ జిల్లా కన్వీనర్ వెంకట్రావు, గన్నవరం జిల్లా నాయకులు రాజశేఖర్, నిరీక్షణ రావు లకు యూనియన్ తరఫున ప్రత్యేక అభినందనలు తెలిపారు. చింతయ్యను కలసి పరామర్శించిన వారిలో జిల్లా కన్వీనర్ చలమలశెట్టి రమేష్ బాబు, అవనిగడ్డ సభ్యత్వ నమోదు కమిటీ ప్రతినిధి, జిల్లా నాయకుడు అడపా సాయిబాబు, గుడివాడ నియోజకవర్గ నుంచి గుడివాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు, జిల్లా నాయకులు గూడపాటి రాజు, పాత శ్యామ్, పెడన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గంగాధర్, విజయవాడ ప్రెస్ క్లబ్ కార్యదర్శి దాసరి నాగరాజు, సీనియర్ నాయకుడు నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

కాగిత పరామర్శ

మాగంటి కనక చింతయ్యను టిడిపి పెడన నియోజకవర్గ ఇంచార్జ్ ,టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కాగిత కృష్ణప్రసాద్ గురువారం పరామర్శించారు .ఆరోగ్య స్థితి గతులను అడిగితెలుసుకుని ఆరోగ్య పరిస్థితుల గురించి ,జాగ్రత్తల గురించి కాగిత కృష్ణప్రసాద్ చింతయ్య కు వివరించి మనోధైర్యాన్ని కల్పించరు .పరామర్శించిన వారిలో టిడిపి నాయకులు ఇల్లూరి లీలాకృష్ణ ,బొర్ర ఖాసి ,మల్ల సూర్యచంద్ర రావు ,గంగుమోలు శివయ్య ,మురాల వెంకటేశ్వరరావు ,రామన్ ఉన్నారు.

అపరాల నమోదు 31లోపు పూర్తి చేయండి

విశాలాంధ్ర-పమిడిముక్కల: మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాల పరిధిలో వేసిన మినుము మొక్కజొన్న ఇతర పంటల నమోదు ఈ నెల 31 లోపు పూర్తి చేయాలని వ్యవసాయ సహాయ సంచాలకులు (ఎడిఎ) గన్నవరం యం. సునీల్ తెలిపారు. గురువారం ఏఓ కార్యాలయంలో రబి పంట నమోదు ఇతర శాఖ పరమైన అంశాలపై గ్రామ వ్యవసాయ సహాయకులు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ ఈ- పంట నమోదైన రైతులకు మాత్రమే ఇన్పుట్ సబ్సిడీ కనీస మద్దతు ధర ఇతర ప్రభుత్వ పథకాలు అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి ఎస్ గణేష్ రెడ్డి గ్రామ వ్యవసాయ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినిలకు బూట్లు పంపిణీ

విశాలాంధ్ర-మచిలీపట్నం : లేడీ యంప్తల్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విశ్రాంతి ఉద్యోగి వేమూరి శివనాగేశ్వరరావు రూ. 20 వేలు వితరణతో గురువారం 40 మంది ఇంటర్ మొదటి తరగతి విద్యార్థినిలకు బూట్లు సాక్షులు పంపిణీ కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఐయినంపూడి ఆనందకుమార్ మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగి తన కష్టార్జితంలో కళాశాల విద్యార్థుల కోసం వితరణ అందించటం స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ కళాశాల ప్రిన్సిపాల్ ఐయినంపూడి ఆనంద కుమార్ కళాశాలలో అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని అందులో భాగంగానే విద్యార్థినులకు బూట్లు సాక్సులు, యూనిఫారంలు, ఐడి కార్డులు, వంటి విన్నత పథకాలు ద్వారా ప్రోత్సహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు విజయశ్రీ, రమణారావు, షాజీదా బేగం, రేపల్లె రాంబాబు, లంకిశెట్టి హరిబాబు తదితరులు పాల్గొన్నారు. పేద కుటుంబాల నుంచి వచ్చిన తమకు బ్రాండెడ్ బూట్లు సాక్సులు పంపిణీ చేసినందుకు విద్యార్థినిలు కృతజ్ఞతలు తెలిపారు.

यूनियन बैंक Union Bank of India
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ప్రాంతీయ కార్యాలయము, మచిలీపట్నం.

బంగారు నగల వేలం ప్రకటన

ఈ క్రింద ఉదహరించిన ఖాతాదారులు మా బ్యాంకు నందు బంగారు నగలు తనఖా పెట్టి అప్పు తీసుకొని తిరిగి చెల్లించమని నోటీసులు పంపినసూ తిరిగి చెల్లించని కారణంగా బ్యాంకు నిబంధనల ప్రకారం ది. 11-01-2023, బుధవారం సా॥ 4.00 గంటలకు బ్రాంచి అవరణలో బహిరంగవేలం వేయబడును. వేలం వేసినా బకాయి రద్దు కాని యెడల వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకొని మిగిలిన బకాయి వసూలు చేయబడును. ఈ దిగువ ఖాతాదారు ఎవరైనా మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలం నోటీసు వర్తిస్తుంది. అప్పు నోటీసులు అందని వారికి మరియు నోటీసులను తిరస్కరించిన వారికి పత్రికా ముఖమున చివరిసారిగా ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

వ. సం.	ఖాతా నెం.	ఋణగ్రహీత పేరు	స్థూల బరువు (గ్రాములలో)
		కానూరు బ్రాంచి	
1.	146216540000892	చాగంటిపాటి జగన్మోహనరావు, తండ్రి : వెంకటస్వామి, 2వ అంతస్తు, కంచర్ల ప్లాజా, గాంధీ బొమ్మ ఎదురుగా, కానూరు, పెనమలూరు మండలం, విజయవాడ-520007	18.50
2.	146216540000008	యం. వెంకటేశ్వరరావు, తండ్రి : భద్రాచలం, 2-18, శివాలయం వీధి, కానూరు, పెనమలూరు మండలం, విజయవాడ-520007	27.00
		పామర్రు బ్రాంచి	
1.	042116540001781	యం. వీరగోపి, హెచ్.నెం. 28-12, గఫ్ఫార్ సెంటర్, పామర్రు.	16.00
		నాగాయలంక బ్రాంచి	
1.	037630100323847	కారంకి శివపార్వతి, భర్త : కారంకి నాగ మల్లేశ్వరరావు, గణపేశ్వరం గ్రామం, నాగాయలంక మండలం, కృష్ణా జిల్లా - 521120	23.00

షరతులు : 1) వేలంలో పాల్గొనువారు రూ. 5,000/- (అక్షరాల ఐదు వేల రూపాయలు మాత్రమే) ధరావత్తు చెల్లించవలెను. 2) వేలంలో ఆభరణములు పొందినవారు ధరావత్తు సొమ్ము మినహా మిగిలిన సొమ్మును వెంటనే చెల్లించి ఆభరణములను పొందవలెను. వేలంలో ఆభరణములు పొందని వారికి ధరావత్తు సొమ్ము వేలం అనంతరం తిరిగి చెల్లించబడును. 3) ఏ స్థితిలోనైనా వేలం నిలుపుదల చేయుటకు గాని, నియమ నిబంధనలు మార్చుటకు గాని బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. 4) వేలంలో పాడిన సొమ్మును అంగీకరించుటకు లేక తిరస్కరించుటకు బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. 5) వేలంలో పాల్గొను వారు ఆధార్ మరియు పాన్‌కార్డు కాపీలను సమకూర్చవలెను.

ది. 04-01-2023 సం/- అధీకృత అధికారి

నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

రంగు మారిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలి : ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్

విశాలాంధ్ర-మోపిదేవి : మాండోస్ తుఫాన్‌తో నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని, తడిసిన రంగు మారిన, మొలక వచ్చిన ధాన్యాన్ని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు కొనుగోలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి అట్లూరి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం ఆధ్వర్యంలో గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరావు మాట్లాడుతూ తడిసి మొలకొచ్చిన ధాన్యాన్ని షరతులు లేకుండా మద్దతు ధరకు కొనుగోలు చేయాలని కోరారు. మాండోస్ తుఫాన్‌తో కోత కోసి పనులమీద ఉండి, పంట నష్టపోయిన రైతులకు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. ఎంటీ యు 1061 ధాన్యం రకం గతంలో ఏ గ్రేడ్‌గా ఉండేదని ఇప్పుడు దాన్ని బిగ్రేడ్‌గా మార్చారని దీంతో రైతులు నష్ట పోతున్నారని తెలిపారు. వెంటనే 1061 రకాన్ని ఏ గ్రేడ్‌గా పరిగణించాలని డిమాండ్ చేశారు. ధాన్యం తేమశాతం ఆర్.బి.కెలలో ఒక విధంగాను, మిల్లర్ల వద్ద ఒక విధంగా ఉంటుందని అలా కాకుండా ఆర్.బి.కెలలో ఏవిధంగా తేమశాతం నిర్ధారిస్తే దాని ప్రతిపాదికనే కొనుగోలు చేయాలని కోరారు. రైతులు తోలిన ధాన్యానికి పది రోజులలో డబ్బు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తహసీల్దార్ శివరామకృష్ణకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి అద్దాడ ప్రసాద్‌బాబు, రైతు సంఘం నాయకులు మలేంపాటి కోటేశ్వరరావు, బండి రామకృష్ణ, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 11న జాతీయ లోక్ అదాలత్

విశాలాంధ్ర-మచిలీపట్నం : రాజ్యాంగం కల్పించిన సమాన న్యాయం, సత్వర న్యాయం అందించడమే న్యాయ సేవాధికార సంస్థ లక్ష్యమని సీనియర్ సివిల్ జడ్జి, డీఎల్‌ఎస్‌ఏ కార్యదర్శి కె.వి.ఆర్ కృష్ణయ్య అన్నారు. గురువారం జిల్లా కోర్టు ఆవరణలో న్యాయసేవా సదన్లో డీఎల్‌ఎస్‌ఏ కార్యదర్శి పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన సమాన న్యాయం అనుసరించి సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు 1987లో న్యాయ సేవాధికార సంస్థ చట్టం ప్రభుత్వం తెచ్చిందన్నారు. దీని ద్వారా పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలందరికీ సమాన న్యాయంతో పాటు, సత్వర న్యాయం అందించేందుకు లోక్ అదాలత్లు ఏర్పాటు చేశారన్నారు. కృష్ణాజిల్లాలో గత ఏడాది 39,784 కేసులు లోక్ అదాలత్ల ద్వారా పరిష్కరించినట్లు తెలిపారు. ఉమ్మడి కృష్ణాజిల్లా పరిధిలోని అన్ని కోర్టుల పరిధిలో పెండింగ్ కేసులు పరిష్కారం చేసుకోవడానికి కక్షిదారులకు అవకాశం కల్పిస్తూ ఫిబ్రవరి 11వ తేదీన జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. అన్ని రకాల సివిల్ కేసులు, రాజీపడదగ్గ క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, మోటారు వాహన ప్రమాద క్లయిమ్లు పరిష్కరించుకోవచ్చన్నారు. కావున కక్షిదారులు జాతీయలోక్ అదాలత్ను సద్వినియోగం చేసుకొని అధిక సంఖ్యలో వారి తగాదాలను రాజీ మార్గం ద్వారా వారి పరిష్కరించుకోవాల్సిందిగా తెలిపారు.

టీడీపీ నాయకుల హౌస్ అరెస్ట్

విశాలాంధ్ర-మచిలీపట్నం : స్థానిక లక్ష్మీటాకీస్ సెంటర్‌లోని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు కుప్పం పర్యటన అడ్డగించిన పోలీసుల వైఖరిని నిరసిస్తూ శుక్రవారం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చే కార్యక్రమానికి వెళ్తున్న కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కోనకళ్ళ నారాయణరావు పోలీసులు హౌస్ అరెస్ట్ చేసారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అరెస్టులతో ప్రజాస్వామ్యం గొంతు నొక్కుతున్నారని అన్నారు. ఈ జగన్మోహన్‌రెడ్డి భారత రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ నిరసనలు చేయకుండా అడ్డుకుంటున్నాడు. చంద్రబాబు హయాంలో ఉన్నపుడు మీ నాన్న రాజశేఖర్‌రెడ్డి ఆయన చని పోయిన తర్వాత నీవు మరియు ప్రజాసంకల్పయాత్రకు యాత్రలు ఇన్ని పాదయాత్రలు చేసుకోవడానికి వీలు కల్పించి మీ సభల్లో ఎటువంటి ఆవాంఛనీయత సంఘటనలు జరగకుండా పోలీస్ పందోబస్తు ఇచ్చారు అది ప్రజాస్వామ్యం మీద నిబద్ధత అంటే. కానీ ఈరోజు నువ్వు చేస్తున్న పనికి ప్రజలు హర్షించరు కచ్చితంగా వ్యతిరేకిస్తారు నీ పతనానిక నాంది పలుకుతారు అని ఆయన అన్నారు. లంకే హరిబాబు, ఇలియాస్ పాషా, బత్తిన దాస్, పిప్పళ కాంతారావు, లంకిశెట్టి నీరజ, యార్లగడ్డ సీతారామయ్య, పాలపర్తి పద్మజ, వీళ్ళను కూడా హౌస్ అరెస్ట్ చేశారు.

గుడ్లవల్లేరులో పింఛన్లు అందజేత

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు : స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో నూతన ఫెంక్షన్లను అందజేసారు. ఎ.పి.పి. కొడాలి సురేష్ అధ్యక్షతన పింఛన్ల పత్రాలను ఆయా వ్యక్తులకు పంపీణీ చేశారు. ఈ కార్యక్రమంలో గుడివాడ ఎన్.టి. ఆర్. స్టేడియం వైస్ చైర్మెన్ పాలేటి చంటి, వైస్ ఎమ్.పి.పి. శాయన పూర్ణ రవి కుమార్, ఎమ్.పి.టి.సి సభ్యులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

జీఓ-1 రద్దు చేయాలని తెలుగు మహిళ విన్నూతంగా రోడ్లు శుభ్రం చేస్తూ నిరసన

విశాలాంధ్ర-గుడివాడ : రాష్ట్ర ప్రభుత్వం అర్ధరాత్రి తీసుకు వచ్చిన జీవో 1ను వెంటనే రద్దు చేయాలని కోరుతూ తెలుగు మహిళా నాయకులు అసిలేటి నిర్మల, సిరిపురపు తులసీరాణి, మదాల రోజాలు పారిశుద్ర్య కార్మికులతో కలసి విన్నుతంగా గురువారం స్థానిక కొతిబొమ్మ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద రొడ్లులను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళాలు తదితరులు పాల్గొన్నారు.

సాల్మన్‌రాజుకు ఆంగ్లభాషలో డాక్టరేట్

విశాలాంధ్ర-గుడివాడ : గుడివాడకు చెందిన యార్లగడ్డ సాల్మన్‌రాజుకు అంగ్లభాష విభాగంకు చెందిన పరిశోధక ఎన్‌హన్సింగ్ ది రీడింగ్ స్కిల్స్ ఆఫ్ ది టెక్నికల్ అండర్ గ్రాడ్యుయేట్స్ ఆఫ్ కోస్టల్ ఏరియా ఆఫ్ ఆంధ్రప్రదేశ్ విత్ ద అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ వర్డ్స్ పర్ మినిట్(డబ్ల్యూపియమ్) టెస్ట్ ఇన్ ఆకాడమిక్ లెర్నింగ్ ఇన్విరోన్‌మెంట్ (ఎంఎల్ఇ)-యాన్ ఎంపిరికల్ స్టడీ అనే అంశంపై తాడి నారాయణ పర్యవేక్షణలో ఆంధ్రా యూనివర్సిటీ యార్లగడ్డ సాల్మన్‌రాజులకు డాక్టరేట్ అందజేసినట్లు గురువారం సాల్మన్‌రాజు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు ఉపయోగపడే అంగ్లభాష రీడింగ్ స్కిల్స్‌ను ఏ విధంగా అభివృద్ధి చేయవచ్చో తెలుసుందన్నారు. తనకు పిహెచ్‌డి ప్రొసిడింగ్ అందజేసిన విశ్వవిదాలయ ఉపకులపతి పి.విజిడి ప్రసాదరెడ్డికి అభినందలు తెలిపారు.

వివాహితపై దాడి

విశాలాంధ్ర-కోడూరు : కోడూరు-లింగారెడ్డిపాలెం మెయిన్‌రోడ్డు నక్కవానిదారి సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి ఒంటరిగా బైకు వెళ్తున్న వివాహితపై దాడిచేసాడు. మహిళ గట్టిగా కేకలు వేయటంతో అదే దారి వెంట వెళ్ళే వారు రావటంతో అతను పారిపోయాడు. ఆమెకు తీవ్రగాయాలు కావటంతో అవనిగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి నట్లు కేసుమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కోడూరు ఎస్ఐ రాజేంద్ర ప్రసాద్ తెలిపారు.

10న సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 10వ తేదీ ఉదయం 10 గంటలకు మండల పరిషత్ అధ్యక్షులు గోగం సురేష్ అధ్యక్షతన జరుగనున్నందున మండలంలోని అన్ని శాఖల అధికారులు తమ తమ పూర్తి సమాచారంతో హాజరవ్వాలని ఎంపీడీవో టీ.సీతామహాలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో కోరారు.

'యువశక్తి'లో పాల్గొనాలని విజ్ఞప్తి

విశాలాంధ్ర- పెడన : జనసేన పార్టీ ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ నిర్వహిస్తున్న యువశక్తి కార్యక్రమానికి పెద్ద ఎత్తున యువతీ, యువకులు హాజరుకావాలని జనసేన పెడన నియోజకవర్గ నాయకుడు ఎస్వీ బాబు గురువారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఈ నెల 12వ తేదీన ఉత్తరాంధ్ర వేదికగా శ్రీకాకుళం జిల్లా రణస్థలంలో నిర్వహించనున్న కార్యక్రమం ద్వారా యువతి యువకులు వారి గళంతో ఉత్తరాన సమస్యలను తెలియజేయాలని ఉద్దేశంతో పవన్ కళ్యాణ్ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు.

సంక్షేమ ఫలాలు ఇంటి ముంగిటకే : ఎమ్మెల్యే సింహాద్రి

విశాలాంధ్ర-అవనిగడ్డ: రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రతి సంక్షేమ కార్యక్రమం లబ్ధిదారుల ఇంటి ముందుకే చేరుతుందని శాసనసభ్యులు రమేష్ బాబు అన్నారు.అవనిగడ్డ పంచాయతీ పరిధిలోని వీవర్స్ కాలనీ,ఏకలవ్య కాలనీ,బందలాయిచెరువులో గురువారం ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సింహాద్రి మాట్లాడుతూ అందిస్తున్న సేవలు దేశానికే ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, ఎంపీపీ తుంగల సుమతీదేవి, వైసీపీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, ఎంపీటీసీ అవనిగడ్డ స్వర్ణకుమారి, కో ఆప్షన్ సభ్యులు నజీర్ బాష, పార్టీ నాయకులు, ఉప సర్పంచ్ జయ గోపాల్, వార్డు మెంబర్ మురుగు మల్లేశ్వరి, చింతలపూడి బాలు, సింహాద్రి రామనాథం, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

'నాడు-నేడు' పనులు వేగవంతం : కలెక్టర్ బాషా

విశాలాంధ్ర-ఘంటసాల: శ్రీకాకుళం సచివాలయం రైతు భరోసా కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా తనిఖీ తనిఖీ చేశారు. ఆయన జెడ్పీ పాఠశాలను సందర్శించి నాడు- నేడు పనుల పురోగతి ఆరా తీశారు. పనులు వేగవంతం చేయలన్నారు. నిర్మాణంలో ఉన్న టాయిలెట్స్ త్వరగా పూర్తి చేయాలన్నారు. పాఠశాలలో కిచెన్ తనిఖీ చేసిన కలెక్టర్ పి. రంజిత్ బాషా పరిశుభ్రత పాటించాలన్నారు. కోడి గుడ్ల సరఫరా గురించి ఆరా తీశారు. రోజుకు ఎంతమందికి భోజనాలు తయారు చేస్తున్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. తొలుత జడ్పీ పాఠశాల ఆట స్థలం ఆవరణలో నిర్మాణంలో ఉన్న సచివాలయం ఆర్బీకే భవన నిర్మాణాలు కలెక్టర్ పరిశీలించారు. కోర్టు సూచనలకు అనుగుణంగా నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు.అనంతరం కలెక్టర్ కొడాలి గ్రామంలో రైస్ మిల్లు సందర్శించి సేకరించిన ధాన్యం వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైస్ క్వాలిటీ, కెర్నెల్ రేషియో, మిషనరీ వర్కింగ్, గోనె సంచుల రోటేషన్ గురించి కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం సేకరణ 50 శాతంపైగా పూర్తి అయిందని 2.25 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఇప్పటిదాకా కొనుగోలు చేయడం జరిగిందన్నారు. సంక్రాంతికి కోన్ని ప్రాంతాల్లో కోతలు మొదలు పెడతారన్నారు. రైతులకు ఎలాంటి నష్టం జరుగకుండా నిబంధనలకు అనుగుణంగా తడిసిన ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. రైతులు ఆందోళన చెందవద్దన్నారు. మిల్లర్లతో సంబంధం లేకుండా ప్రభుత్వం ధాన్యం సేకరణ పాలసీ అమలు చేస్తున్నదని అన్నారు. కలెక్టర్ రైతులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మిల్లర్లు ఎవరైనా ధాన్యం లోడ్ దించుకోమని చెపితే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రైతులు సొంతంగా వాహనాలు సమకూర్చుకుని ధాన్యం రవాణా చేసుకుంటే రైతులకు రవాణా చార్జిలు, హమాలి చార్జీలు చెల్లించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమాల్లో ఆర్ డివో ఐ. కిషోర్, డిఇవో తాహెరా సుల్తానా, డిఎస్వో వి. పార్వతి, సివిల్ సప్లయిస్ డిఎం శ్రీధర్, పంచాయితీరాజ్ ఎస్.ఈ ఈరాస్వామి, జిల్లా వ్యవసాయాధికారి మనోహరరావు, మండల తహసిల్దారు రామానాయక్, ఎంపిడివో కె.వి. సుబ్బారావు, ఏవో కె. మురళీ కృష్ణ, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారులకు భూసేకరణ పూర్తి చేయాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం : జాతీయ, రాష్ట్ర రహదారుల ప్రాధాన్యతను గుర్తించాలని భూసేకరణ, పరిహారం చెల్లింపులు చేపట్టి రహదారుల నిర్మాణాల వేగవంతానికి చర్యలు చేపట్టాలని రాష్ట్ర రోడ్డు రవాణా, ఆర్ అండ్ బి ప్రిన్సిపల్ సెక్రటరీ పి.ఎస్.ప్రద్యుమ్న సూచించారు. గురువారం మధ్యాహ్నం అమరావతి నుండి రాష్ట్ర రోడ్డు రవాణా ఆర్ అండ్ బి ప్రిన్సిపల్ సెక్రటరీ అన్ని జిల్లాల కలెక్టర్లతో, జాయింట్ కలెక్టర్లతో ఎన్.హెచ్.ఎ.ఐ. , ఆర్ అండ్ బి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా మచిలీపట్నం కలెక్టర్ చాంబర్ లో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా కృష్ణాజిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ డాక్టర్. అపరాజిత సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. పి.ఎస్.ప్రద్యుమ్న మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా రహదారుల నిర్మాణాలకు సరిపడా నిధులు అందుబాటులో ఉన్నాయని భూసేకరణ, పరిహారాల చెల్లింపు పూర్తి చేసి ప్రారంభంకాని రహదారులను ప్రారంభించాలని, పురోగతిలో ఉన్న రహదారులు వేగవంతం చేయాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ, జిల్లాలో జాతీయ రహదారులను మెరుగుపరిచేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధమైనదని తెలిపారు. జిల్లా కేంద్రం మీదుగా ఎన్ హెచ్ 9, ఎన్ హెచ్ 5 , 214 ఏ తదితర జాతీయ రహదారులు కొనసాగుతున్నాయని వివరించారు. భూ సేకరణ కార్యక్రమం వేగవంతం చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫెరెన్స్ లో ఎన్.హెచ్.ఎ.ఐ., ఆర్ అండ్ బి శాఖల అధికారులు పాల్గొన్నారు.

వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం కిట్లు పంపిణీ

విశాలాంధ్ర-గుడివాడ : స్థానిక పాటిమిద అంకిత మహిళాభివృద్ధి సంస్థలోని వ్యాధిగ్రస్తులకు గురువారం వెనిగండ్ల ఫౌండేషన్ అధ్వర్యంలో పౌస్టికాహార కిట్లును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధినేత వెనిగండ్ల రాము మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలలో వెనిగండ్ల ఫౌండేషన్ ముందుంటుందన్నారు. సమాజ ఉన్నతిలో మహిళల పాత్ర కీలకమన్నారు.

జార్ఖండ్‌లోని పవిత్ర శిఖర్జీ పుణ్యక్షేత్రాన్ని పర్యాటక కేంద్రంగా మార్చవద్దు - జైన్‌లు

విశాలాంధ్ర-గుడివాడ : జార్ఖండ్ రాష్ట్రంలోని పవిత్రమైన శిఖర్జీ పుణ్యక్షేత్రాన్ని పర్యాటక కేంద్రంగా మార్చవద్దంటూ పట్టణంలోని జైన్‌లు కుటుంబ సభ్యులతో కలసి స్థానిక నెహ్రూచౌక్‌లో ధర్నా నిర్వహించారు. జైన్ నాయకులు మాట్లాడుతూ తమకు ఎంతో పవిత్రమైన శిఖర్జీను పుణ్యక్షేత్రం గానే ఉంచాలన్నారు. జార్ఖండ్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం స్పందించే వరకు దేశవ్యాప్త నిరసనలు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జైన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ సెల్ రాష్ట్ర అనుబంధ విభాగాల అధ్యక్షుడిగా అనిల్ కుమార్

విశాలాంధ్ర-కూచిపూడి : ఎస్సీ సెల్ రాష్ట్ర అనుబంధ విభాగాల అధ్యక్షుడిగా ఎమ్మెల్యే కైలేఅనిల్ కుమార్ నియామకంపై గురువారం మొవ్వ మండలంలోని కార్యకర్తలు నాయకులు ఆనందోత్సాహాలతో స్వీట్లు పంచుకున్నారు. వైసీపీకి నిబద్ధత, అంకిత భావంతో పనిచేస్తున్న అనిల్ కుమార్ ఈ పదవితో పార్టీని మరింత బలోపేతానికి తీసుకెళ్లగలరనే ఆశా భావాన్ని మండల నేతలు పలువురు వ్యక్తం చేశారు. కాగా ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

పేదలకు బండి ఆర్థిక చేయూత

విశాలాంధ్ర-మచిలీపట్నం : 36వ డివిజన్లో ప్రమాదవశాత్తు చెట్టు మీద పడి మంచానికే పరిమితమైన కాగిత వీరబాబు కుటుంబానికి అండగా నిలిచిన మచిలీపట్నం జనసేన పార్టీ ఇన్చార్జి బండి రామకృష్ణ పదివేల రూపాయల నగదు నిత్యావసరాలు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరబాబు కూలికి వెళ్తే గాని ఇల్లు గడవని పరిస్థితని ఇద్దరు పిల్లలు ఉన్న విభిన్న ప్రతిభావంతులు కావడం (అంగవైకల్యం) తో వారు కదలలేని పరిస్థితి ఇటీవల భార్యకు గుండె సంబంధిత వ్యాధికి చికిత్స అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డం రాజు, రామ్ జ్యోతి,తోట రాజేష్,వేముల చక్రి,నరసింహ, మైకేల్, మణికంఠ, వీరబాబు కుటుంబ సభ్యులు జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

పల్లె ప్రాశస్త్యాన్ని చాటిన సంక్రాంతి నృత్య సంబరాలు

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : జె ఎం ఎస్ యోగభారతి వారి నాట్యవేద అకాడమి ఆఫ్ మ్యూజిక్ అండ్ డాన్స్ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం ఘం టసాల సంగీత నృత్య కళాశాల కళావేదికపై జరిగిన సంక్రాంతి నృత్య సంబరాలు గ్రామాల ప్రాశస్త్యాన్ని, గ్రామీణ ప్రజల జీవనశైలిని తెలుపుతూ సాగాయి. భారతదేశంలో సూర్యమాసం ప్రకారం వచ్చే ఒకే ఒక పండుగ సంక్రాంతిగా చెప్పుకోవచ్చని, రైతుల లోగిళ్ళు పాడిపంటలతో విలసిల్లుతూ ఆనందం పరవళ్ళు తొక్కించే పండుగ సంక్రాంతి అని, ధనుర్మాసం సాధకుల మాసం కావడంతో సాధకులకు మంచి సమయమని, అవసరం లేనివి వదిలించుకోవడం తెలియజేసేదే భోగిమంటల అంతరార్ధమని, ఆవు పేడతో చేసిన పిడకలతో వేసే భోగి మంటలు క్రిమినాశనం జరుగుతుందని తెలుపుతూ కూచిపూడి నృత్య రంగాన గుర్తింపు తెచ్చుకున్న వర్ధమాన నర్తకిమణులు జంగం సోదరీమ ణులు మనీషా చక్రవర్తి,శిరీషా చక్రవర్తిల నృత్య దర్శకత్వంలో వారి శిష్య బృందంతో సంక్రాంతి సంబరాల పేరిట ప్రదర్శించిన జానపద నృత్యహేళ ఆసక్తిగా ఆద్యంతం కరతాళ ధ్వనులందుకుంటూ సాగింది. సంక్రాంతి పండుగ విశిష్టతను, గ్రామీణ జీవన శైలి వైభవాన్ని తెలియచెప్పేందుకు ఇటువంటి నృత్య ప్రదర్శనలు ఎంతో అవసరమని,నర్తకిలను అభినందిస్తూ ప్రసంగించారు.

బ్యాలెట్ ద్వారానే ఎన్నికలు నిర్వహించాలి

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : కేంద్రం, రాష్ట్రలలో ఎక్కడా ప్రజాస్వామ్యం కొనసాగడంలేదని ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ,మాజీ మంత్రి ఎం.మారెప్ప ఆరోపించారు. గురువారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు.ముఖ్య అతిధిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం కొనసాగాలి అంటే ప్రతిఒక్కరు తమ ఓటు ఇష్టమైన వారికి వేసుకోవాలన్నారు. అయితే ప్రస్తుతం బ్యాలేట్ కాకుండా ఈవీఎంల ద్వారా జరుగుతున్న ఎన్నికలు పెద్ద బూటకం అన్నారు. ఈవీఎం ద్వారానే మరలా ఎన్నికలకు వెళ్ళితే బిజెపి మాత్రమే అధికారంలోకి వస్తుందన్నారు. క్షణం ఈవీఎంలను వెంటనే రద్దు చేసి పాత విధానం అయిన బ్యాలెట్ ద్వారానే ఎన్నికలు నిర్వమించే విధంగా ప్రజలు వత్తిడి తీసుకురావలని సూచించారు. రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి మహేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో దళితులు గిరిజనులు బీసీలు అల్పసంఖ్యాకులైన మైనారిటీలు అన్ని రంగాల్లో వివక్షతకు గురిఅవుతున్నారన్నారు. కులాల ప్రజల పక్షంగా ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పోరు సాగిస్తుందని దానిలో భాగంగా ఫిబ్రవరి 14వ తేదీన కాంగ్రెస్ వాదులైన సోషలిస్టు మేధావులతో రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. జాతీయ అధ్యక్షులు కెవి శ్రీధర్ మాట్లాడుతూ టీఆర్ఎస్ పార్టీ మరికొన్ని ఇతర పార్టీలు మద్దతు కోరుతున్నాయని అణగారిన కులాల అభివృద్ధిని కాంక్షించే ప్రధాన ఎజెండాతో సాగే ఏ పార్టీతోనైనా కొనసాగే అవకాశం భవిష్యత్తులో ఉందన్నారు.ఈ కార్యక్రమంలో గోగి రెడ్డి అంజలీదేవి, బాషా, పొదలి వెంకట్రావు, కవిత, లక్ష్మీనారాయణ, అప్పలరాజు, దానా గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

క్రమశిక్షణ గల నాయకుడు కెల్లా

విశాలాంధ్ర-విజయవాడ : క్రమశిక్షణ కలిగిన నాయకుడు కామ్రేడ్ కెల్లా సూర్యనారాయణ అని సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు అన్నారు. 59వ డివిజన్ కమ్యూనిస్టు పార్టీ సభ్యులు కామ్రేడ్ కెల్లా ససూర్యనారాయణ సంతాప సభ గురువారం సింగనగర్‌లోని ఆయన ఇంటి వద్ద జరిగింది. ఈ సభలో పాల్గొన్న కోటేశ్వరరావు మాట్లాడుతూ వృత్తి రీత్యా రిక్షా కార్మికుడైన కామ్రేడ్ సూర్యనారాయణ సింగ్‌నగర్ ప్రాంతంలో పార్టీ విస్తరణకు తనవంతు కృషి చేశారని తెలిపారు. పాత 25వ డివిజన్ కార్యదర్శిగా పనిచేసి ఆ ప్రాంత కార్పోరేటర్లగా తమ్మిన దుర్గారావు, తమ్మిన దుర్గల గెలుపుకు కృషి చేయడంతో పాటు కార్పొరేటర్లగా ఉన్నవారికి చేదోడు వాదోడుగా వారికి అందుబాటులో ఉండేవారని చెప్పారు. ఆ ప్రాంత ప్రజలకు సేవ చేయుటలో తన వంతు కృషి చేశారని కొనియాడారు. ఒకనాడు గతంలో పశ్చిమ నియోజకవర్గ పరిధిలో ఈ ప్రాంతం ఉండేదని నాడు సింగనగర్, పాయకాపురం రావాలంటే సత్యనారాయణ థియేటర్ వద్ద రైల్వే గేట్ ఉండుటవలన ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడేవారని ఆ ఇబ్బందులు తొలగించేందుకు కార్పొరేటర్లుగా తమ్మిన దుర్గారావు, ఎమ్మెల్యేగా కె.సుబ్బరాజుల కృషితో సింగ్‌నగర్ ఫ్లై ఓవర్ నిర్మాణానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఇందులో సూర్యనారాయణ లాంటి కార్యకర్తల కృషి ఎంతో ఉందన్నారు. సూర్యనారాయణ వంటి కార్యకర్తని కోల్పోవడం పార్టీకి తీరని లోటు అన్నారు. వారి కుటుంబ సభ్యులకి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శివర్గ సభ్యులు కె.వి.భాస్కరరావు, తాడి పైడియ్య, అనంతలక్ష్మి సేవాసమితి అధ్యక్షులు పెనుమెత్స అప్పలరాజు, సింగరాజు సాంబశివరావు, ఎల్.శివకుమార్, డివిజన్ కార్యదర్శి షేక్ సుభానీ, కె.రామరాజు, 30వ డివిజన్ కార్యదర్శి రవికుమార్, కె.ఆదినారాయణ, ఎస్.చిన్నా, చంటి, నాగరాజు, ఎస్.కె.రఫి తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర-జగ్గయ్యపేట: సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను గురువారం అందజేశారు. ధర్మవరపుపాడు తండాకి చెందిన భూక్య సురేష్‌కి రూ.26 వేలు, మల్కాపురం గ్రామానికి చెందిన పండ్రాకొల రాధమ్మకి రూ.24 వేలు, గౌరవరం గ్రామానికి చెందిన మార్తి త్రివేణికి రూ.15 వేల చెక్కులను అందజేశారు.

అభ్యంతరాలుంటే తెలియజేయాలి

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : రాష్ట్ర ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల్లోని మహిళలకు ఆర్థిక చేయూత అందించేందుకు ప్రభుత్వం 2019 ఏప్రిల్ 11నాటికి ఉన్న స్వయం సహాయక సంఘాల బ్యాంకు రుణాల అప్పు నిల్వ మొత్తంను 4 విడతల్లో సంఘాల పొదుపు ఖాతాలకు జమ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించినట్లు యూసీడీ పీవో తెలిపారు. ఇప్పటి వరకు 2 విడతల ఆసరా సొమ్ము నేరుగా పొదుపు సంఘాలకు వారి ఖాతాలకు జమ చేయటం జరిగిందని తెలిపారు. సీఎం వైఎస్ఆర్ ఆసరా 3వ విడత మంజూరుకు అర్హత గల సంఘాల జాబితాను సోషల్ ఆడిట్‌లో భాగంగా వార్డు సచివాలయాల్లో జనవరి 3వ తేది నుండి 8వ తేది సాయంత్రం వరకు ప్రదర్శించుచున్నారు. వీటిలో సంఘాల పొదుపు ఖాతా వివరాల్లో ఏమైనా మార్పులు ఉంటే వాటి వివరాలు మున్సిపల్ కార్యాలయంలోని యూసీడీ విభాగంలో అందజేసి సరిచేసుకోవాలని తెలిపారు.

'జగనన్న శాశ్వత భూ హక్కు-భూరక్ష' తప్పులతడక

రైతు సంఘాల సమన్వయ సమితి రాష్ట్ర కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రాష్ట్రంలో జరుగుతున్న వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు-భూరక్ష పథకంతో రైతులకు మేలు జరుగుతుందని ఆనందం కన్నా అందులో జరుగుతున్నా లోభూష్ట విధానాలతో ఆత్మహత్య చేసుకునే విధంగా ఉందని రైతు సంఘాల సమన్వయ సమితి రాష్ట్ర కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 100 ఏళ్ల తరువాత చేపట్టిన రీసర్వే కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమానికి సింహభాగం నిధులు కేంద్రం ఇస్తుందని, అంతే కాకుండా కేంద్రం ఇచ్చిన స్టాండర్డ్ ఆపరేటివ్ ప్రొసీజర్ విధివిధానాలు స్పష్టంగా అమలు చేసి ఎక్కడా లోటుపాట్లు జరగకూడదని ఇచ్చిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఎక్కడా పాటించకపోవడంతో వేలాది మంది రైతులు సివిల్ కోర్టు మెట్లు ఎక్కె పరిస్థితి వచ్చిందన్నారు. పాస్ పుస్తకం అంటే రైతుకు స్పందించి అన్ని వివరాలు అందులో పొందుపరిచి ఉంటాయని 100 ఏళ్ల అనంతరం మళ్ళీ దాని సర్వే జరుగు తుండటంతో రైతులు అనందించారని నేడు రైతులకు జీవన్మరణ సమస్యగా మారిందన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం అవేమి పాటించకుండా, డ్రోన్‌తో తీసిన విజువల్స్‌తో వాళ్లకు వాస్తవంగా ఉన్నదెంత డ్రోన్ తో తీసిన దానిలో ఎంత ఉందో చూడకుండా తమకు తోచిన విధంగా పొందుపరుస్తున్నారు. డ్రోన్‌తో తీసిన వాటిలో కొంత తగ్గినా ,పెరిగినా రైతును కూర్చోబెట్టి మాట్లాడదాలి కానీ అలా చేయడం లేదన్నారు. చేపల చెరువులు కూడా ఇదే సమస్యలు ఎదుర్కొంటున్నాయి. రైతుల సమక్షంలో డ్రోన్ ద్వారా ఫోటోలు తీసి హద్దులు గుర్తించాలని నిబంధన ఉంది పట్టా పుస్తకంలో ఒకరికంటే ఎక్కువ మందిని కలిగి ఉంటుంది, తక్కువ ఎక్కువల్లో వాటా కలిగి ఉంటుందని పేర్కొన్నారు.ఒక పుస్తకంలో 70 మంది ఉంటే అందులో భూమి కలిగి ఉన్న రైతు లోన్ కానీ ఇతర వాటికి ఉపయోగించుకోవాలి అంటే మిగతా 70 మంది అనుమతి తప్పనిసరి ప్రభుత్వమే చేపుతుంద న్నారు. ఈ పుస్తకాల పై బ్యాంక్ లోన్ తీసుకోవాలంటే ఆ పుస్తకం బ్యాంక్ అధికారికి చూపించాల్సిన అవసరం లేదని ప్రభుత్వమే చెప్తుంటే ఇంకా దానికి విలువ ఏముంటుందన్నారు. జగన్ బొమ్మ పథకాలు అందరికి పొద్దున లేస్తే చూడాలని ఉంటే పుస్తకాలపై మీ బొమ్మ పథకాల బొమ్మలేందుకు, లామినేషన్ చేసి ప్రత్యేక పత్రం ఇవ్వండి తక్షణమే ఈ పుస్తకాలు వెనక్కు తీసుకుని పూర్తి పారదర్శకంగా చేయండి, లేదా పుస్తకాలు తగలబెడతాం అన్నారు.రేపు(శుక్ర) రెవెన్యూ సదస్సు ఉంది ఆహ్వానం లేకపోయినా కలెక్టర్ ను కలిసి సమస్యలను ఆయన దృష్టికి తీసుకు వెళ్తాం అన్నారు. రైతాంగ సమాఖ్య అధ్యక్షులు యెర్నేని నాగేంద్రనాధ్ మాట్లాడుతూ ఇప్పటికే 8 లక్షల పుస్తకాలు ప్రింట్ అయినట్టు ప్రభుత్వం గెజిట్ విడుదల చేసిందన్నారు. సర్వే పూర్తయిందని ఇచ్చిన గెజిట్‌పై ఏమన్నా సమస్యలు ఉంటే కోర్టుకు వెళ్ళడం తప్ప వేరే దిక్కు లేదన్నారు. గ్రామ సభలు నిర్వహించామని, పంచాయితీ నోటీస్ బోర్డ్ లలో పెట్టామని చెప్పున్నారు కాని ఎక్కడా ఆ విధంగా చేయలేద న్నారు. భూ హక్కు భూ రక్ష అని చెప్పి ఉన్న హక్కులు తీసేసారన్నారు. వాటిల్లో అనేక సరిదిద్దలేని తప్పులున్నాయి, తహసీల్దారు దృష్టికి తీసుకెళ్లినా అధికారులు చేతులు ఎత్తేస్తున్నారన్నారు. ఇదే విధంగా వ్యవహరిస్తే రైతులు తిరగబడే రోజులు దగ్గర ఉన్నాయి. ఇప్పటికైనా తప్పులు సరిచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు కె.కేశవరావు,ఆళ్ళ వెంకట గోపాలకృష్ణ,చుండూరి రంగారావు, కుర్రా నరేంద్ర, శివానంద్, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న గృహాల పరిశీలన

విశాలాంధ్ర-వత్సవాయి : లింగాలలో నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా జగనన్న కాలనీలో లబ్ధిదారులు నిర్మించే ఇళ్ళ నిర్మాణ పనులను రాష్ట్ర ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పేదల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా సీఎం జగన్ స్థలాలు మంజూరు చేసి ఇళ్ల నిర్మాణాలకు ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. లింగాలలో 78 మంది ఇళ్ల స్థలాలు మంజూరు చేయగా అందులో 60 మందికి పైగా ఇళ్ళ నిర్మాణ పనులు ప్రారంభిం చారని త్వరలో ఇళ్ల నిర్మాణ పనులు పూర్తి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు,డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్,మండల పార్టీ అధ్యక్షులు గాదెల రామారావు,మాజీ సర్పంచ్ గుత్తా శంకర్రావు,మద్దాల వీరయ్య చౌదరి,లింగాల గ్రామ నాయకులు అంబోజి వెంకటకృష్ణ,గ్రామ పార్టీ అధ్యక్షుడు కనక చంద్రావు, అంబోజి జీవరత్నం,రెవెన్యూ అధికారులు, పాల్గొన్నారు.

బాలికావిద్యను ప్రోత్సహించిన సావిత్రి బాయి పూలే : సీడీపీవో సత్యవతి

విశాలాంధ్ర-తిరువూరు: మహిళల పట్ల తీవ్రమైన వివక్ష కొనసాగుతున్న రోజుల్లోనే బాలికావిద్యను ప్రోత్సహించిన తొలి మహిళా ఉపాధ్యాయురాలు, ఆదర్శ వనిత సావిత్రి బాయిపూలే అని సీడీపీవో జీ సత్యవతి అన్నారు. జన విజ్ఞానవేదిక ఆధ్వర్యంలో ఎస్సీ బాలికల వసతి గృహంలో బుధవారం రాత్రి సావిత్రి బాయి పూలే జయంతి కార్యక్రమం జరిపారు. జేవీవీ ప్రతినిధులు సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. అనంతరం సీడీపీవో ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో జేవీవీ సమత మండల కన్వీనర్ ఎస్ ఉషారాణి, చెకుముకి కన్వీనర్ హరికృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్ గంగాధర్, వసతి గృహం సంక్షేమాధికారి కే సంపూర్ణలు పాల్గొన్నారు.

అమరావతి కార్, ఏసీ టెక్నీషియన్స్ క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-విజయవాడ(లబ్బీపేట): అమరావతి కార్ ఏసీ టెక్నీషియన్స్ వెల్ఫేర్ అసోసియేషన్స్ నూతన క్యాలెండర్‌ను వైఎస్సార్‌సీపీ తూర్పునియోజకవర్గ ఇన్‌చార్జ్ దేవినేని అవినాష్ గురువారం ఆవిష్కరించారు. అమరావతి కార్ ఏసీ టెక్నీషియన్స్ వెల్ఫేర్ అసోసియేషన్స్ అధ్యక్షులు, వీనస్ కార్‌కూల్ అధినేత అబ్దుల్ సమి మాట్లాడుతూ అమరావతి కార్ ఏసీ టెక్నీషియన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల అందరికీ లైఫ్ ఇన్స్యూరెన్స్ ఉచితంగా అందించామని, ప్రభుత్వం తరపున సభ్యులకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు అమరావతి కార్ ఏసీ టెక్నీషియన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎప్పుడు ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అమరావతి కార్ ఏసీ టెక్నీషియన్స్ వెల్ఫేర్ అసోసియేషన్స్ గౌరవాధ్యక్షులు సయ్యద్ ఖలీల్, బిన్యామిన్, కార్యదర్శి షేక్ సాదిక్, సహాయ కార్యదర్శి నాని కోశాధికారి అబ్దుల్ రజాక్, కార్యవర్గ సభ్యులు అజయ్, షేక్ ఇబ్రహీం, బర్కతుల్లా, షరీఫ్, అమాన్, సంషీర్ తదితరులు పాల్గొన్నారు.

అవయవదానంపై అవగాహనకు 5,500 కి.మీ.యాత్ర

విశాలాంధ్ర-విజయవాడ: ప్రజల కలలు, ఆకాంక్షలను పరిరక్షించాలనే తన ఉద్దేశానికి అనుగుణంగా, ఎడెల్ వైజ్ టోకియో లైఫ్ ఇన్సూరెన్స్ తన 3 వారాల అవయవ దాన ప్రచార కార్యక్రమాన్ని హైదరాబాద్‌లో ప్రారంభించిందని సంస్థ ఎండీ, సీఈఓ సుమిత్ రాయ్ తెలిపారు. జిందగీ ఎక్స్‌ప్రెస్ అని పిలవబడే ఒక రకమైన రిలే మారథాన్‌ను ప్రారంభించడం ద్వారా, ఈ జీవిత బీమా సంస్థ దేశవ్యాప్తంగా దాదాపు 5,500 కిలోమీటర్లు పర్యటించనుందన్నారు. అవయవ దానంపై అవగాహన పెంచడానికి, తమ అవయవాలకు సంబంధించి సరైన ఎంపిక చేసుకోవడంలో ప్రజలకు సహాయపడటానికి, అవయవాలు అందించడాన్ని కొనసాగించండి అనే సందేశాన్ని అందిస్తుందని చెప్పారు. వరుసగా 4వ సంవత్సరం ఈ జీవిత బీమా సంస్థ తన అవగాహన ప్రయత్నాలను పెంపొందించడానికిగాను 1997 నుండి భారతదేశ అవయవ దానం తీరుతెన్నులను మెరుగుపరచడానికి పనిచేస్తున్న ఎన్జీఓ మోహన్ ఫౌండేషన్‌తో కలసి ఎడెల్ వైజ్ టోకియో లైఫ్ ఇన్సూరెన్స్ .పనిచేస్తోందని వివరించారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు పెద్దపీట : మొండితోక

విశాలాంధ్ర-వీరులపాడు: చైర్మన్ గా ముహమ్మద్ మస్తాన్, వైస్ చైర్మన్ గా నల్లమల్లి మురళి, డైరెక్టర్లుగా 17 మంది ప్రమాణస్వీకార కార్యక్రమం గురువారం నందిగామ వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు అంగరంగ వైభవంగా నిర్వహించారు.నందిగామ పట్టణ పురవీధులలో భారీ ఊరేగింపుగా ర్యాలీ నిర్వహిస్తూ పార్టీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు,ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ లు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మార్కెట్ యార్డ్ కు చేరుకున్నారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గృహ నిర్మాణ శాఖా మంత్రి జోగి రమేష్, మాజీ దేవాదాయ శాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ లు, మాజీ మంత్రి వసంత నాగేశ్వరరావు లు పాల్గొన్నారు. మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ సామాజిక న్యాయానికి, మహిళా సాధికారితకు ముఖ్యమంత్రి పెద్దపేట వేశారని అన్నారు. రైతుబిడ్డ, మైనారిటీ సోదరుడు మహమ్మద్ మస్తాన్ మార్కెట్ యార్డ్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేయడం చాలా సంతోషంగా ఉందని మంత్రి జోగి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ లకు ఉన్నత పదవులు ఇస్తూ, బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యంలో చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. నూతన పాలక వ్యవసాయ సమస్యలు,రైతుల సమస్యలు తీర్చే విధంగా కృషి చేయాలని మాజీ హోంశాఖ మాత్యులు వసంత నాగేశ్వరరావు ఆకాంక్షించారు.ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్, ఎమ్మెల్యే జగన్ మోహన్ రావు లు మాట్లాడుతూ మహమ్మద్ మస్తాన్ పార్టీ బలోపేతానికి, పార్టీ గెలుపుకు ఎనలేని కృషి చేశారని మస్తాన్ విధేయతను పార్టీ గుర్తించి మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి కట్టబెట్టిందని అన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా రూ.686 కోట్లతో ట్యాబులు

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : ముండ్లపాడులోని జెడ్పీ పాఠశాలలో 10వ తరగతి చదివే విద్యార్థులకు జగనన్న స్ఫూర్తి అనే బుక్ పంపిణీ, 8వ తరగతి చదివే విద్యార్థులకు బైజుస్ కంటెంట్ తో ఉన్న ట్యాబ్‌లు పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు డిజిటల్ టెక్నాలజీ విద్యతో మరింత రాణించేలా కార్యాచరణతో సీఎం జగన్ ముందుకు వెళ్తున్నారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.686 కోట్లతో విలువైన 5,18,740 ట్యాబ్‌లు పంపిణీ చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, సర్పంచ్ గూడపాటి లావణ్య, జెడ్పీటీసీ పూట్ల నాగమణి, వైస్ ఎంపీపీ గుంటుపల్లి వాసు, మాజీ ఎంపీపీ గుడిపాటి శ్రీనివాస్,మండల పార్టీ అధ్యక్షులు పూట్ల నాగేశ్వరరావు, గింజుపల్లి శ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షులు కూచి విష్ణు, గూడపాటి, చెన్నకేశవరావు, విద్యా కమిటీ చైర్మన్ నరాల మధుసూదన్‌రెడ్డి, నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నారెడ్ల కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

రౌడీ రాజ్యాంగం జీఓ 1 రద్దు చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్) : కేడీలు అంతా కలిసి అర్ధరాత్రి రాసిన రౌడీ రాజ్యాంగం జీవో నెంబర్ 1 రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు విజయవాడ పశ్చిమ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ శ్రేణులు చిట్టినగర్ సెంటర్ వద్ద అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేసి, చీకటి జీవో 1 కాపీలను తగ్గులబెట్టారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర కార్యదర్శి పెందుర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ గాంధీజీ స్వతంత్రం కోసం పోరాటం చేసినప్పుడు కూడా ఈ పరిస్థితి రాలేదన్నారు. మైనార్టీ నాయకులు ఎమ్ ఎస్ బేగ్ మాట్లాడుతూ కేడీ నెంబర్ ఒన్ ఇచ్చిన జీ వో నంబర్ 1 అనాలోచిత నిర్ణయమని, ప్రభుత్వం జనవరి 2వ తారీఖున జీ.వో విడుదల చేసి అదే ప్రభుత్వం 3వ తారీఖున రాజమండ్రిలో ఫించన్ పెంపు పేరుతో వందలాదితో రోడ్ షో, సభలు నిర్వహించారని, తక్షణమే ఈ చీకటి జీ వో రద్దు చేయాలని ఎమ్ ఎస్ బేగ్ డిమాండ్ చేశారు.

వరి పైరులో తెగుళ్లు నివారణకు సూచనలు

విశాలాంధ్ర-తిరువూరు: మునుకుళ్ళలో గురువారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం బడి కార్యక్రమం జరిగింది. దాళ్వా వరి పైర్లలో ఉల్లి కోడు, ఆకు ముడత తెగుళ్లు ఆశించినందున రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని తిరువూరు మండల వ్యవసాయధికారిణి పద్మ సూచించారు. ఉల్లికోడు నివారణకు పిలక దశలో ఎకరాకు కర్బోఫురాన్ 3 గ్రాముల గులికలను 10కిలోలు లేదా ఫోరేట్ 10 గ్రాముల గులికలు 5 కేజీలు వేయాలని ఆకు ముడత నివారణకు ఎకరాకు కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 50 శాతం పొడి మందును వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వీఏఏ లు, రైతులు పాల్గొన్నారు.

పేదలకు అందని రేషన్ బియ్యం

విశాలాంధ్ర-విస్సన్నపే టౌన్: పేదలకు ఇంటింటికీ బియ్యం అందించేందుకు ఏర్పాట్లు చేశామని, ఇందుకు ప్రత్యేక వాహనాలు సైతం ఏర్పాటు చేసి, పెద్దమొత్తం ఖర్చు చేస్తున్నామని ఇటు ప్రభుత్వం, అటు అధికారులు చెబుతున్నా, అవి క్షేత్రస్థాయిలో సకాలంలో అందక అందని ద్రాక్షలా మారుతున్నాయి. నిబంధనల ప్రకారం, ప్రతి నెలా 31వ తేదీ నాటికి గోడౌన్ నుంచి దుకాణాల పేరుతో నడుస్తున్న సేల్స్ పాయింట్లకు చేరాల్సి ఉంది. అవి అక్కడి నుంచి ప్రతి నెలా 1వ తేదీ నుంచి పేదల ఇళ్ల వద్దకు వాహనాల్లో తీసుకెళ్లి, వాలంటీర్లు అందించాల్సి ఉంది. విస్సన్నపేట గోడౌన్ పరిధిలోని విస్సన్నపేట, రెడ్డిగూడెం మండలాలకు చెందిన 66 దుకాణాలకు 470 టన్నుల బియ్యం, 16 టన్నుల పంచదార ఈ విధానంలో ఈనెల 1వ తేదీ నుంచి ఇంటింటికీ సరఫరా చేయాల్సి ఉంది. ఇందుకు భిన్నంగా కేవలం 120 టన్నుల బియ్యాన్ని మాత్రం గురువారం నాటికి ఇప్పటివరకు పేదలకు పంపిణీ చేసేందుకు తరలించగా, ఇవి 23 దుకాణాల పరిధిలో అందజేస్తున్నారు. మిగిలిన 350 టన్నుల బియ్యం ఎప్పుడు అందిస్తారో తెలియదు. ఒకవైపు సంక్రాంతి పండుగ సమీపిస్తుండగా, ఇప్పటివరకు ఇంకా ఆరు టన్నుల పంచదార అందించలేని దుస్థితి నెలకొంది. సరకు ప్రభుత్వం నుంచి విస్సన్నపేటకు చేరుకోవటంలో జాప్యం నెలకొందని, త్వరలోనే మిగిలిన సరకంతా ప్రభుత్వం నుంచి రాగానే పేదలకు పంపిణీ చేయనున్నామని గోడౌన్ అధికారి అరవింద్ తెలిపారు.

8న గ్రూప్ 1 స్క్రీనింగ్ పరీక్ష

13 పరీక్ష కేంద్రాల్లో హాజరుకానున్న 6431 మంది అభ్యర్థులు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా ఈనెల 8వ తేది ఆదివారం నిర్వహించనున్న గ్రూప్-1 స్క్రీనింగ్ పరీక్షకు పటిష్ట ఏర్పాట్లు చేసి కేంద్రాలను సిద్దం చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అధికారులను ఆదేశించారు. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ రాష్ట్ర స్థాయిలో నిర్వహించే ఏపీపీఎస్సీ గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష ఏర్పాట్లుపై స్థానిక కలెక్టర్ కార్యాలయంలో గురువారం కలెక్టర్ సంబందిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 8వ తేది ఆదివారం నగరంలోని 13 కేంద్రాల్లో పరీక్షను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం10.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు, మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు ఆఫ్‌లైన్, ఆబ్జెక్టివ్ విధానంలో పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. మరో 13 మంది ఛీఫ్ సుపరిండెంటెంట్లుగా నియమించామని, పరీక్షల మెటీరియల్‌ను ఆయా కేంద్రాలకు తరలించేందుకు లైజన్ అధికారులకు ఇద్దరు ఆర్మడ్ పోలీస్‌లను ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. అభ్యర్థులు హాల్‌టిక్కెట్‌తో పాటు ఫోటోతో ఉన్న ఏదైన ఒరిజనల్ ఆధార్‌కార్డు, డ్రైవింగ్‌లైసెన్స్, ఓటర్ కార్డు, పాస్‌పోర్టు, రేషన్‌కార్డు, ఐడి గుర్తింపు కార్డులను తప్పకుండా తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో డీఆర్‌వో కే.మోహన్‌కుమార్, ఏసీపీ ఎం.సత్తిబాబు, ఏపీపీఎస్సీ కో-ఆర్డినేటర్ ఎస్.నాగూర్ షరీఫ్ పాల్గొన్నారు.

పనుల్లో నాణ్యత లేకుంటే బిల్లులు చెల్లించం : కమిషనర్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నిర్మాణ పనుల్లో నాణ్యాత లేకుంటే బిల్లులు చెల్లించేదిలేదని నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ గుత్తేదారులను హెచ్చరించారు. 23వ డివిజన్ సీవీఆర్ హైస్కూల్‌లో నాడు-నేడు పనుల క్రింద రూ.150 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మాణం పూర్తి అయిన భవనన్ని, నగరంలోని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న ఆధునీకరణ పనులను కమిషనర్ గురువారం ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. పనుల్లో నాణ్యాత ప్రమాణాలు కొరవడినట్లు పరీక్షల్లో తేలితే గుత్తేదార్లకు బిల్లులు చెల్లించటం జరగదని తెలిపారు. అనంతరం 62, 64వ డివిజన్లలోని టెండర్లలో ఉన్న ఫైల్స్, డ్రైనేజీలను పరిశీలించారు. ఈ పర్యటనలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గురునాద్, అధికారులు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

వీరులపాడులో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

విశాలాంధ్ర-వీరులపాడు: అసమర్థుడి పరిపాలనలో రాష్ట్రం అని రంగాల్లో వెనకబడి పోయిందని వీరులపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొండగుంట శ్రీనివాస్ కుమార్ పేర్కొన్నారు. మండలంలోని వీరులపాడు గ్రామంలో గురువారం నిర్వహించిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న సభలను చూసి వైకాపాకు వణుకు పుడుతుందని, సభను అడ్డుకోవడానికి రకరకాల కుట్రలు పొందుతుందని విమర్శించారు. అభివృద్ధిని విస్మరించిన వైకాపా రాష్ట్రాన్ని తీవ్ర అంధకారంలోకి నెట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ చీదిరాల భరత్ రెడ్డి,యూనిట్ ఇంచార్జ్ చల్లా శ్రీనివాసరావు,గ్రామ పార్టీ అధ్యక్షుడు నల్లమల ఉమామహేశ్వరరావు, బూత్ కమిటీ కన్వీనర్ అద్దంకి స్వామి,షేక్ దాదా సాహెబ్, అద్దంకి వెంకటేశ్వర్లు పాలపర్తి శ్రీను నాగశేషు తదితరులు పాల్గొన్నారు

క్షయ వ్యాధి గ్రస్తులకు పౌష్టికాహారం

విశాలాంధ్ర-జగ్గయ్యపేట: కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన టీబి ముక్త్ భారత్ కార్యక్రమంలో స్థానికంగా ఉంటున్న ఉన్న రోగులకు పౌష్టికాహారాన్ని దాతల సహకారంతో సమకూరుస్తున్నామని హాస్పిటల్ సూపరెంటెంట్ డాక్టర్ అల్లా హరీష్, టిబి సూపర్వైజర్ జి నాగరాజు తెలిపారు. అందులో భాగంగా నలుగురు టీబీ వ్యాధిగ్రస్తులకు ఆరు మాసాల పాటు పౌష్టికాహారాన్ని అందించనున్న కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాస్ రావు కు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వం ప్రవేట్ భాగస్వామ్యంతో నిక్షయ మిత్రాలను గుర్తిస్తున్నట్లు ఆయన తెలిపారు. పట్టణ పరిధిలోని దాతలు,రాజకీయ నాయకులు, అధికారులు ప్రధాన మంత్రి చేపట్టిన టీబి ముక్త భారత్ కార్యక్రమంలో భాగస్వామ్యం వహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కాగ ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

8న శాప్ బాక్సింగ్ లీగ్

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : ఈ నెల 8న స్థానిక ఇందిరాగాంధి మున్సిపల్ స్టేడియంలో ఎన్టీఆర్ జిల్లా క్రీడాప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో ఉమ్మడి కృష్ణాజిల్లాల జిల్లాస్థాయి బాక్సింగ్ లీగ్‌ను నిర్వహించనున్నట్లు ఉమ్మడి కృష్ణాజిల్లా క్రీడాప్రాధికార సంస్థ ముఖ్యకార్యనిర్వహణాధికారి యు.శ్రీనివాసరావు, ఎన్టీఆర్ జిల్లా క్రీడాప్రాధికారసంస్థ ఛీఫ్ కోచ్ ఎస్ఏ.అజీజ్ ఒక ప్రకటనలో తెలిపారు. 2008-10 మధ్య జన్మించిన బాలబాలికలు పోటీలలో పాల్గొనేందుకు అర్హులన్నారు.

పేకాట శిబిరంపై దాడి

విశాలాంధ్ర-వీరులపాడు: తిమ్మాపురం గ్రామ సరిహద్దు వద్ద గురువారం కోడిపందాల శిబిరం పై దాడి నిర్వహించినట్లు వీరులపాడు మండల ఎస్సై సోమేశ్వరరావు తెలిపారు. ఈ దాడిలో ముగ్గురు వ్యక్తులతో పాటు రెండు కోళ్లు, రెండు కోడి కత్తులు, 6200 నగదు, 22 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై సోమేశ్వరరావు తెలిపారు. సంక్రాంతి సందర్భంగా కోడిపందాలు, పేకాట, గుండాట మరియు చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలు ఎవరు నిర్వహించిన కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఎస్సై హెచ్చరించారు.

అన్న మందలించాడని ఆత్మహత్య

విశాలాంధ్ర-విజయవాడ (క్రైమ్): అన్న మందలించడని తమ్ముడు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన విజయవాడ పాయకాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వాంబేకాలనీకి చెందిన మక్కిన ప్రదీప్(34) కార్పెంటర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తుంటాడు. కొంత కాలంగా భార్యభర్తలకు గోడవలు జరిగాయి. దీంతో ప్రదీప్ సోదరుడు గొడవలు ఎందుకుని తమ్ముడిని మందిలించాడు. ఈమేరకు మనస్థాపంకు చెందిన ప్రదీప్ ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యాను ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న పాయకాపురం పోలీసులు మృతదేహాన్ని పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అనారోగ్యంతో ఆత్మహత్య: అనారోగ్య సమస్యలు తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. గౌతమ్ నగర్‌కు చెందిన సత్యనారాయణ(45) కొంతకాలంగా ఆనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు. ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యానును ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈమేరకు కృష్ణలంక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గ్రామాభివృద్ధికి కృషి

విశాలాంధ్ర-తిరువూరు: ప్రభుత్వం మంజూరు చేసే నిధులతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తిరువూరు మండల ఆంజనేయపురం గ్రామ సర్పంచ్ మామిడి కుటుంబరావు అన్నారు. గురువారం ఆంజనేయపురం గ్రామ సచివాలయంలో జరిగిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ మౌలిక సదుపాయాల కల్పనకు పంచాయతీ కృషి చేస్తుందని, ప్రజలు కూడా సకాలంలో పన్నులు చెల్లించి, ఆర్థిక వనరుల పెంపుకు తోడ్పడాలని సూచించారు. గత ఏడాది కాలంలో గ్రామానికి మంజూరైన నిధులు చేసిన అభివృద్ధి పనులను వివరించారు. ఉప సర్పంచ్ భాస్కర్ పంచాయతి కార్యదర్శి రమేష్ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

8న బీసీలకు శిక్షణా తరగతులు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : బీసీలకు రాజ్యాధికారం పొందే విధంగా రానున్న ఎన్నికల్లో పోటీ చేయటానికి తగిన విధంగా సమయాత్తం కావటానికి శిక్షణా తరగతులను ఈ నెల 8న కేతన కొండ దగ్గర ఉన్న ఆర్కే ఇంజనీరింగ్ కాలేజీలో నిర్వహిస్తున్నామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లాకా వెంగళరావు యాదవ్ తెలిపారు. గురువారం గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీలను అన్ని రాజకీయపక్షాలు ఓటు బ్యాంకు గానే పరిగణిస్తున్నాయని ఎన్నికల సమయంలో ఓట్లు పొందడానికి అనేక రకాలుగా ప్రలోభ పెడుతున్నారు. ఈ కార్పొరేషన్‌లకు నిధులు లేకపోవడంతో చైర్మన్లు, డైరెక్టర్లు ఉత్సవ విగ్రహాలుగా ఉన్నారన్నారు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బీసీలకు దామాషా ప్రకారం సీట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. జనాభా లెక్కల ఆధారంగా లెక్కిస్తే బీసీలకు న్యాయం జరుగుతుందని కోరుతున్న పట్టించుకోవడం లేదన్నారు. ఈ పరిస్థితుల్లో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బీసీలు ప్రజాప్రతినిధులుగా ఎదగడానికి ప్రజల్లో మమేకం కావడానికి వారికి తగిన శిక్షణ తరగతులు ఇవ్వాలని నిర్ణయించామన్నారు. ముఖ్యఅతిథిగా జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య రానున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అన్నే రామచంద్రయ్య, వై.నాగేశ్వరరావు, నర్తు రామారావు, ఆవుల నరసింహారావు, లక్ష్మీనారాయణ, గోంపా అప్పారావు, గోగుల రమణారావు, కొండల సాయికుమార్ పాల్గొన్నారు.

జైనుల పుణ్య క్షేత్రాలకు రక్షణ కల్పించాలి



విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్) : దేశంలోని వివిధ ప్రాంతాల్లో జైనుల పుణ్యక్షేత్రాల రక్షణ కల్పించాలని, వాటి పవిత్రతను కాపాడాలని విజయవాడ జైన్ సంఘ్ కన్వీనర్ పన్నాలాల్‌జైన్ అన్నారు. గుజరాత్‌లోని జైనమందిరంపై జరిగిన దాడి, జార?ండ్‌లోని శిఖర్జిని పర్యాటక కేంద్రంగా మార్చటాన్ని ఖండిస్తూ విజయవాడ జైన్ సంఘ్ ఆధ్వర్యంలో భారీ మౌన ప్రదర్శనను నిర్వహించారు. జైనులు వేలాదిగా దుకాణాలను మూసి వేసి స్వచ్ఛందంగా కుటుంబ సమేతంగా ప్రదర్శనలో పాల్గొన్నారు. తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రం నుంచి ప్రదర్శనగా బయలుదేరిన జైనులు బందరురోడ్డు మీదుగా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి వినతిపత్రాన్ని అందజేశారు. పన్నాలాల్‌జైన్ మాట్లాడుతూ జార్ఖండ్‌లోని శిఖర్జి తీర్థ ప్రదేశానికి పర్యాటక కేంద్రంగా ఆ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింద న్నారు. జైనులు పూర్తి శాఖాహారాన్ని పాటించటమే కాకుండా అనేక కఠిన నియమాలను ఆచరిస్తూ జీవితాలను కొనసాగిస్తారన్నారు. అటువంటి జైన పుణ్యక్షేత్రాన్ని పర్యాటక కేంద్రంగా ప్రకటించటం వలన జైనుల సిద్ధాంతాలకు విరుద్ధంగా అక్కడి కార్యకలాపాలు జరిగే ప్రమాదముందన్నారు. గురువారం ఏపీ వ్యాపితంగా 22 నగరాల్లో నిరసన కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జైన సమాజ్ నాయకులు రాజేంద్రసోలంకి, అశోక్‌జైన్, సంజయ్‌జైన్, మనోజ్‌కొఠారి, సంజాయ్‌చాజీర్, సందీప్‌జైన్, భోగిలాల్‌జైన్, మహేంద్రజైన్, ప్రవీణ్ రాంకా, మిల్టన్‌జైన్, దినేష్‌జైన్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యనందించేందుకు ట్యాబ్‌లు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : విద్యార్థులకు మరింత మెరుగైన, నాణ్యమైన విద్యను అందించేందుకు ట్యాబ్‌లు దోహదపడతాయని జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు అన్నారు. 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు బైజూస్ ప్రీలోడెడ్ కంటెంట్‌తో రూపొందించిన ట్యాబ్‌ల పనితీరు, విద్యార్థులు ఉపయోగిస్తున్న విధానాన్ని గురువారం కలెక్టర్ స్థానిక బిషప్ అజరయ్య బాలికోన్నత పాఠశాలలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులకు సైతం డిజిటల్ విధానంలో విద్యను అందుబాటులో తీసుకువస్తూ, పాఠ్యంశాలను సులభంగా అర్థమయ్యే రీతిలో రూపొందించిన ట్యాబ్‌లను ప్రతీ విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు, ఉపాధ్యాయులకు బైజూస్ ప్రీలోడెడ్‌కంటెంట్‌తో రూపొందించిన శామ్‌సంగ్ ట్యాబ్‌లను పంపిణీ చేసినట్లు తెలిపారు. జిల్లాలో 8వ తరగతి చదువుతున్న 14వేలకుపైగా విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశామన్నారు. విద్యార్థులందరికీ సులభంగా అర్థమయ్యేలా వీడియో, ఆడియో, త్రీ డైమన్షన్‌తో బోధన జరుగుతుందన్నారు. విద్యార్థులు ఈ ట్యాబ్‌లను సద్వినియోగం చేసుకుని కార్పొరేట్ విద్యా సంస్థల విద్యార్థులతో పోటీ పడే విధంగా ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు.

పదవ తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి

పాఠశాలల్లో 9, 10వ తరగతి విద్యార్థులకు బోధిస్తున్న పాఠ్యాంశాలపై ప్రశ్నలు అడిగి సమాధానాలు తెలుసుకున్నారు. ముఖ్యంగా బయాలజీ సబ్జెక్టుకు సంబంధించి శిలీంద్రంపై అలెగ్జాండర్ ఫ్లెమింగ్ కనుగొన్న పెన్సిలిన్ యాంటీబయోటిక్ పాఠ్యాంశాన్ని విద్యార్థులకు కలెక్టర్ బోధించారు. పదవ తరగతి విద్యార్థులు రానున్న పబ్లిక్ పరీక్షలపై ప్రత్యేక దృష్టి పెట్టి పట్టుదల, ఏకాగ్రతతో అన్ని సబ్జెక్టులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రణాళిక బద్ధంగా చదువుకొని పబ్లిక్ పరీక్షలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు.

జిల్లాలో 2023 జనవరి 1 నాటికి 16 లక్షల 31 వేల 883

జిల్లాలో 2023 జనవరి 1 నాటికి 16 లక్షల 31 వేల 883 తుది ఓటర్లుగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు తెలిపారు. జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో 8 లక్షల 770 మంది పురుషులు, 8 లక్షల 30 వేల 958 మంది స్త్రీలు, 155 మంది థర్డ్ జెండర్‌గా మొత్తం 16 లక్షల 31 వేల 883 ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. వీరిలో తిరువూరు నియోజకవర్గంలో 1లక్ష 54 మంది పురుషులు, 1లక్ష 16 వేల 53 మంది స్త్రీలు, 8 మంది థర్డ్ జెండర్లు, విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో 1లక్ష 20 వేల 460 మంది పురుషులు, 1లక్ష 21 వేల 670 మంది స్త్రీలు, 34 మంది థర్డ్ జెండర్లు, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో 1లక్ష 30 వేల 698 మంది పురుషులు, 1లక్ష 35 వేల 752 మంది స్త్రీలు, 60 మంది థర్డ్ జెండర్లు, విజయవాడ తూర్పు నియోజకవర్గంలో లక్ష 32 వేల 145 మంది పురుషులు, 1లక్ష 35 వేల 989 మంది స్త్రీలు, 20 మంది థర్డ్ జెండర్లు, మైలవరం నియోజకవర్గంలో 1లక్ష 28 వేల 260 మంది పురుషులు, 1లక్ష 34 వేల 781 మంది స్త్రీలు, 13 మంది థర్డ్ జెండర్లు, నందిగామ నియోజకవర్గంలో 94 వేల 429 మంది పురుషులు, 99 వేల 728 మంది స్త్రీలు, 9 మంది థర్డ్ జెండర్లు, జగ్గయ్యపేట నియోజకవర్గంలో 94 వేల 724 మంది పురుషులు, లక్ష 1 వెయ్యి 385 మంది స్త్రీలు, 11 మంది థర్డ్ జెండర్లు ఓటర్లగా ఉన్నట్లు ఆయన తెలిపారు.

పర్యావరణ పరిరక్షణలో రోజ్ సొసైటీ భాగస్వామ్యం అభినందనీయం

నగరాన్ని ఆహ్లాదకరంగా తీర్చిదిద్ది పర్యావరణ పరిరక్షణలో రోజ్ సొసైటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ భాగస్వాములు కావడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు అన్నారు. నగర పాలక సంస్థ, హరిత ప్రియ ప్లాంట్ లవర్స్ సొసైటీ, రోజ్ సొసైటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక సిద్దార్థా హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాలలో ఏర్పాటు చేసిన 6వ రాష్ట్ర స్థాయి అగ్రి ఆర్టి కల్చర్ షో, 5వ గులాబి వార్షిక ప్రదర్శనను కలెక్టర్, నగర పాలక సంస్థ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుడ్కర్ గురువారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర ప్రజలకు వివిధ రకాల గులాబీలు, పూలమొక్కలపై చూడముచ్చటగా కనువిందుచేసేలా ప్రదర్శన ఏర్పాటు చేసిన నిర్వాహకులు అభినందనీయులన్నారు. పర్యావరణ పరిరక్షణకు నగరాన్ని గ్రీన్ సిటీగా తీర్చిదిద్దడంలో రోజ్ సొసైటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సహకరించాలని కోరారు. విజయవాడ కార్పొరేషన్ సహకారంతో నగరంలోనే వివిధ మొక్కలతో నర్సరీ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవటంతో పాటు నగరంలో పచ్చదనానికి ప్రాముఖ్యతనిస్తూ ప్రధాన రహదారుల వెంట బ్యూటిఫికేషన్ చేస్తూ నగర ప్రజలకు కనువిందు చేయనున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా ఇప్పటికే బెంజ్‌సర్కిల్ వద్ద నుండి ప్రధాన రహదారులకు ఇరువైపుల పెయింటింగ్, అందమైన మొక్కలతో ఆహ్లాదకరంగా రూపొందించామన్నారు. నగరంలోని రాజీవ్‌గాంధీ పార్కులో రకరకాల పూల మొక్కలు నాటి ప్రజలకు కనువిందు చేస్తున్నామన్నారు. రానున్న 3 నెలల్లో నగరంలోని ప్రధాన రహదారుల ఇరువైపుల 100 మిల్లింగ్టోనియా, జాత్రా వంటి పూల మొక్కలతో అందంగా తీర్చిదిద్దేందుకు వీఎంసీ ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. దక్షిణాఫ్రికా రాజధాని జోహన్స్‌బర్గ్‌లో బ్లూమింగ్ చెట్ల ఫ్లవరింగ్‌తో గొప్ప పర్యాటక కేంద్రంగా ప్రసిద్ది చెందిందన్నారు. చండీఘడ్, డిల్లీలోని సౌత్ పటేల్ నగరంలో ఉన్న బీపీ పాల్ రోజ్ గార్డెన్‌లను ప్రతీ ఒక్కరూ సందర్శిస్తే అవగాహన కలుగుతుందన్నారు. గులాబీలను ప్లాంటింగ్‌లో పెంచే విధానంపై ప్రతీ ఒక్కరికి అవగాహన ఉండాలని, గులాబీ మొక్కలకు అధిక నీరు వాడడం వల్ల బ్లాక్ స్పాట్స్ వంటి వ్యాధులకు గురి అవుతాయన్నారు.

క్రిమిసంహారిక మందుల వాడడంలోను జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కమీషనర్ మాట్లాడుతూ నగర ప్రజలను కనువిందు చేసేలా 4 రోజుల పాటు వివిధ రకాల గులాబీలు, పూలమొక్కలతో ప్రదర్శన ఏర్పాటు చేయడం శుభపరిణామమన్నారు. నగరాన్ని బ్యూటిఫికేషన్ చేయడంలో రోజ్ సొసైటీ సహకారం అందించాలని కోరారు. గార్డెన్ వరల్డ్, హైబ్రీడ్ చామంతుల గణపతి గార్డెన్, ఎస్‌వీఆర్ గార్డెన్‌లోని పూల మొక్కలు, సేంద్రియ ఉత్పత్తుల ప్రదర్శనతో 70కి పైగా స్టాల్స్ సందర్శకులను కనువిందు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీపీ మేరీ ప్రశాంతి, మాజీ ఎంపీ. లైలా గ్రూప్ సంస్థ చైర్మన్ గోకరాజు గంగరాజు, రోజ్ సొసైటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు జీఎస్ఆర్ మోహన్‌రావు, సెక్రటరీ ఎన్.పద్మప్రియ పాల్గొన్నారు.

6న నగరంలో రీజనల్ రెవెన్యూ సదస్సు

కోస్తాంధ్ర జిల్లా కలెక్టర్లతో ఈనెల 6వ తేది శుక్రవారం స్థానిక లెమన్ ట్రీ హోటల్‌లో రెవెన్యూ శాఖ సదస్సు నిర్వహించనున్నారని జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు తెలిపారు. స్థానిక బందరు రోడ్డులోని లెమన్ ట్రీ హోటల్‌లో రెవెన్యూ శాఖ సదస్సు ఏర్పాట్లును గురువారం కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ సదస్సుకు రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖా మంత్రి ధర్మాన ప్రసాదరావు, సీసీఎల్ఏ ఉన్నతాధికారులు, కోస్తాంధ్ర కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, జిల్లా రెవెన్యూ అధికారులు, డివిజనల్ అధికారులు పాల్గొంటారని తెలిపారు. ఈ సదస్సులో భూముల రీసర్వే, రెవెన్యూ శాఖలకు సంబంధించిన పలు అంశాలపై సమీక్షిస్తారని తెలిపారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

విశాలాంధ్ర-విజయవాడ (లబ్బీపేట): మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని, మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే కోవే (కాన్ఫడరేషన్ ఆఫ్ ఉమెన్ ఎంటరెన్యూర్ ఆఫ్ ఇండియా) ప్రధాన ఉద్దేశమని కోవే జాతీయ అధ్యక్షులు మధు త్యాగి అన్నారు. కోవె సిడీ సంయుక్త ఆధ్వర్యంలో నగరంలోని వేదిక కళ్యాణ మండపంలో ఏర్పాటుచేసిన సిడ్బీ స్వావలంభన మేళాను గురువారం ఆమె ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ మహిళలకు తగిన విధంగా ప్రోత్సాహం అందించి వారిని వ్యాపార రంగాలలో నెంబర్వన్ గా తీర్చిదిద్దడంతో పాటు వారి ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించడమే కోవే ప్రధాన ఉద్దేశమని తెలిపారు. మహిళలతో తాము నిర్వహించే అన్ని కార్యక్రమాలకు సిడీ (స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా) పూర్తి స్థాయిలో సహకరిస్తుందన్నారు. ప్రత్యేక అతిథిగా పాసి డిప్యూటీ జనరల్ మేనేజర్ పి. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ సిడీ చిన్న కుటీర పరిశ్రమలకు తగిన విధంగా ప్రోత్సాహం అందిస్తుందన్నారు. కోవే ఎపి ఛాప్టర్ అధ్యక్షులు రాధిక మాట్లాడుతూ విజయవాడ నగరంలో మూడు రోజుల పాటు స్వావలంభన్ మేళా నిర్వహిస్తున్నామని, మహిళా ఉత్పత్తులకు తగిన విధంగా ప్రోత్సాహం అందించాలన్నారు. ఈమేళా ఈనెల 7వ తేదీ వరకు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 8 గంటల వరకు ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో సిడ్బీ ఎజిఎం సేగు సుకుమార్, కెనరా బ్యాంకు చీఫ్ మేనేజర్ విజయశ్రీ, కోవే నేషనల్ జాయింట్ సెక్రటరీ అపర్ణ, సెక్రటరీ విజయలక్ష్మి, సెక్రటరీ -1 మోహిని, జాయింట్ సెక్రటరీ మాలతి, ట్రెజరర్ శ్రావణ్ జెట్టి, పాస్ట్ ప్రెసిడెంట్ రాజామణి, కమిటీ సభ్యులు సత్యవతి, పాల్గొన్నారు.

ఆల్-న్యూ బీఎండబ్ల్యూ ఎస్ 1000 ఆర్ఆర్ మోటార్రాడ్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): బీఎండబ్ల్యూ మోటార్రాడ్ ఆల్-న్యూ వర్షన్‌లో అత్యంత ప్రజాదరణ పొందిన సూపర్ స్పోర్ట్స్ బైక్ బీఎండబ్ల్యూ ఎస్ 1000 ఆర్ఆర్ భారతదేశంలో నేడు విడుదలైంది. కంప్లీట్లీ బిల్ట్-అప్ యూనిట్‌గా విడుదలైన ఈ బైకు భారతదేశంలో బీఎండబ్ల్యూ మోటర్రాడ్ డీలర్ నెట్‌వర్క్ వ్యాప్తంగా అందుబాటులో ఉంటాయి. డెలివరీలు ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి ప్రారంభమవుతాయి. ఈ సందర్భంగా దీని విడుదల గురించి బీఎండబ్ల్యూ గ్రూపు ఇండియా ప్రెసిడెంట్ విక్రమ్ పావాహ్ మాట్లాడుతూ ఎక్కువ ఇంజిన్ పవర్, షార్పర్ డిజైన్, మెరుగైన ఏరోడైనమిక్స్ అలాగే హ్యాండ్లింగ్ డైనమిక్స్‌లో అసంఖ్యాత ఆవిష్కరణతో రూపొందిందన్నారు.

బీఎండబ్ల్యూ ఎం340ఐఎక్స్ హైపర్‌ఫార్మెన్స్ కలిగిన బీఎండబ్ల్యూ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): బీఎండబ్ల్యూ ఇండియా దేశంలో కొత్త బీఎండబ్ల్యూ ఎం340ఐఎక్స్ డ్రైవ్‌ను విడుదల చేసింది. స్థానికంగా బీఎండబ్ల్యూ ప్లాంట్ చెన్నైలో ఉత్పత్తి చేయబడిన ఈ కారు బీఎండబ్ల్యూ డీలర్‌షిప్ నెట్‌వర్క్‌లో వెబ్‌సైడ్ ద్వారా బుకింగ్‌లకు అందుబాటులో ఉంది. బీఎండబ్ల్యూ గ్రూప్ ఇండియా ప్రెసిండెంట్ విక్రమ్ పవాహ్ మాట్లాడుతూ ఇది షీర్ డ్రైవింగ్ ప్లెజర్ థ్రిల్‌ను వేరోక స్థాయికి తీసుకువెళ్తుందని, ఖచ్చితంగా ఈ కారు విజేతగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ద ఫస్ట్-ఎవర్ బీఎండబ్ల్యూ ఎక్స్ఎం అల్టిమేట్ ఎలక్ట్రిఫైడ్ ఎం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): మొదటి ఎలక్ట్రిఫైడ్ హై పవర్‌ఫార్మెన్స్ బీఎండబ్ల్యూ ఎం మోడల్ , 88కీలో మీటర్ల వరకు ఆల్ ఎలక్ట్రిక్ రేంజ్ కలిగి ఉంది. అత్యంత శక్తిమంతమైన బీఎండబ్ల్యూ ఎం ప్రొడక్షన్ మోడల్, ఇది 4.3సెకన్లలో 0.100 కీలో మీటర్ల యాక్సలరేట్ అవుతోంది. ప్రిస్మాటిక్ 3డీ నిర్మాణం, బోవర్స్ అండ్ విల్కిన్స్ డైమండ్ సరౌండ్ సౌండ్ సిస్టమ్‌తో స్కల్ప్టెడ్ హెడ్‌లైనర్‌ను వెనుక తిరిగి ఉన్న విలాసవంతమైన బీఎండబ్ల్యూ ఎం లాంజ్ అయింది.

అమేజాన్ ఫ్రెష్ పై ఈ "సూపర్ వేల్యూ డేస్"

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఈనెల 1వతేదీ నుంచి 8వతేదీ వరకు కిరాణా, ఇంటి అవసరాలు, ప్యాకేజ్డ్ ఆహారాలు, స్నాక్స్, పానియాలు, నిత్యావసరాలు పై 45శాతం వరకు అమేజాన్‌లో తగ్గింపు పొందండి. రూ 249కంటే ఎక్కువ ఆర్డర్స్ అన్నింటి పై ప్రైమ్ సభ్యులు కోసం ఉచిత డెలివరీ. ప్రైమ్ కస్టమర్స్ కోసం రూ 1200 కనీస ఆర్డర్ పై కొత్త కస్టమర్స్ కోసం ఫ్లాట్ రూ 200 క్యాష్ బ్యాక్, మరియు నాన్-ప్రైమ్ కస్టమర్స్ కోసం కనీస ఆర్డర్ విలువ రూ 1,500. జనవరి 4తేదీ నుంచి 7వతేదీ వరకు ఐసీఐసీఐ క్రెడిట్ డెబిట్ కార్డ్స్ ద్వారా అదనంగా 10శాతం ఆదా చేయండి.

బ్రిటానియా మారీ గోల్డ్ మై స్టార్టప్ సీజన్ 4.0 ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): బ్రిటానియా మారి గోల్డ్ అందుబాటులోకి తీసుకు వచ్చిన మై స్టార్టప్ క్యాంపెయిన్ మూడు సీజన్లు విజయవంతంగా పూర్తి కాగా, భారతదేశంలోని మహిళా పారిశ్రామికవేత్తలకు వారి వ్యాపార ప్రయాణాన్ని ప్రారంభించేందుకు అనువుగా వారికి ఆర్థిక, కౌశల్యాభివృద్ధిని అందిస్తోంది. ఎన్ఎస్‌డిసి సహకారంతో సీజన్ 2 క్యాంపెయిన్ 10 వేల గృహిణులకు కమ్యూనికేషన్ కౌశల్యాలు, ఆర్థిక సాక్షరతను సమాచార, కమ్యూనికేషన్ సాంకేతికత ద్వారా అందించి, సహకారాన్ని అందించింది. తన సీజన్ 3లో గృహిణులకు వారి వ్యాపారాలను విస్తరించేందుకు ఇంటర్నెట్ వినియోగాన్ని అలవర్చుకునేందుకు సహకరించింది. సీజన్ 4 ప్రముఖ అంశాలలో ఇందులో పాల్గొనే ప్రతి ఒక్కరికీ వ్యాపార సాక్షరత కార్యక్రమం గూగుల్ అందిస్తున్న ఉమెన్ విల్ కార్యక్రమం ప్రయోజనాలను అందుకునేందుకు అవకాశం లభిస్తుంది. అందులో వ్యాపారం పట్ల ఆసక్తి పెంపొందించే, వ్యాపారాన్ని నిర్వహించే, దాని ప్రగతిని ఉత్తేజించే "ఎలా" అనే పాఠ్యాంశం కూడా ఉంటుంది. ఈ ప్రయాణాన్ని ప్రారంభించే ప్రతి ఒక్కరికీ ప్రమాణ పత్రాన్ని అందిస్తారు.

జీఓ-1ను వెంటనే ఉపసంహరించుకోవాలి

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : మండల కేంద్రం అయిన పెనుగంచిప్రోలు తూర్పు బజారు దళితవాడలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి తెలుగుదేశం పార్టీ నాయకులు వినతి పత్రం అందజేసినారు. ప్రజాస్వామ్యానికి విఘతం కలిగించే చీకటి జీవో ను ఉపసంహరించుకోవాలని నిరసన తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో కర్ల వెంకట నా రాయణ. జిల్లేపల్లి సుధీర్ బాబు.నల్లపునేని కొండ చుంచు రమేష్ బాబు.కర్లహరి.కనపర్తి శ్రీనివాసరావు.గుగులోతు రమేష్ మాదాల శ్రీనివాసరావు.చిరంజీవి. బోవనారి. సుబ్బారావు ముళ్ల గిరి.రాంబాబు.రవీంద్ర. కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి బంగారు పతకం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ కొత్తపేటలోని పొట్టిశ్రీరాములు చలవాది మల్లిఖార్జునరావు ఇంజనీరింగ్ కళాశాల అండ్ టెక్నాలజీ మరోసారి తన సత్తాను చాటుకుంది. నూతన శాతం ఉత్తీర్ణత, నూతన శాతం ప్లేస్‌మెంట్‌తో పాటుగా ఈసారి కళాశాల ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగం నుండి సొంత్సన తనూజ లక్ష్మీ ప్రవంతి 9.27 సీజీపీఏతో జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజీకల్ యూనివర్శిటీ టాపర్‌గా నిలిచి గోల్డ్ మెడల్ సాధించిందని యూవనిర్శటీ స్నాతకోత్సవ సభలో ఆ గోల్డ్‌మెడల్ అందజేయడం జరుగుతోందని యూవవర్శిటీ వైస్‌ఛాన్సలర్ ప్రకటించారు. గురువారం కళాశాల ప్రాంగణంలో తనూజకు అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా కళాశాలలోని ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ వై.రాజేంద్రబాబు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జే.లక్ష్మీనారాయణలు మాట్లాడుతూ తనూజ పట్టుదలతో సృజన్మాతకత దృక్పధంతో కష్టపడి చదివేదని అన్నారు. విద్యా విధాన విషయంలో కౌన్సిలింగ్ కేర్ టేకింగ్ విధానం, మోటివేషనల్ ప్రోగ్రామ్స్, పర్సనాలిటీ డెవలప్మెంట్ వంటి తదితర కార్యక్రమాలు విద్యార్థుల ఆలోచన విధానాన్ని, పోటీ ప్రపంచంలో ముందు సాగేలా ఉపయోగపడుతున్నాయని తెలిపారు. ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎస్.మణికంఠ, కళాశాల సెక్రటరీ టీ.లక్ష్మణస్వామి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.పతంజలి శాస్త్రి, ట్రెజరర్ కొత్తమాసు వెంకటేశ్వరరావు, ప్రెసిడెంట్ చలవాది మల్లిఖార్జునరావు తదితరులు పాల్గొని తనూజకు అభినందలు తెలియజేశారు.

గ్రేడ్ 2 వీఆర్వోల ప్రొబిషన్ డిక్లేర్ చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : గ్రామ రెవెన్యూ అధికారుల గ్రేడ్ 2 వీఆర్వోల ప్రొబిషన్ డిక్లేర్ చేయాలని రాష్ట్ర రెవిన్యూ స్టాంప్స్& రిజిస్ట్రేషన్ మంత్రి ధర్మాన ప్రసాదరావును కలసి విజ్ఞప్తి చేసినట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు తెలిపారు. గురువారం మంత్రి చాంబర్‌లో సంఘం అధ్వర్యంలో రూపొందించి నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంత్రి సమక్షంలో అవిష్కరించామన్నారు. అనంతరం మంత్రితో విర్ఓ,విఆర్ఎలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరామన్నారు.ముఖ్యంగా గ్రామ రెవెన్యూ అధికారుల గ్రేడ్ 2 వీఆర్వోల ప్రొబిషన్ డిక్లేర్ చేయాలని,పార్ట్ టైం గ్రామ రెవెన్యూ అధికారులు రేషన్ కార్డులు ,ఆరోగ్యశ్రీ కార్డులు అందజేయాలని కోరామన్నారు. వీఆర్వోలకు సీనియర్ అసిస్టెంట్ పోస్టులు వన్ టైం సెటిల్మెంట్ కింద ఖాళీలు భర్తీ చేయాలని,రేషియో పెంచాలని అలాగే రాష్ట్ర గ్రామ రెవిన్యూ అధికారుల సంఘానికి గుర్తింపు సంఘంగా చేయాలని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అప్పలనాయుడు. రెవిన్యూ జేఏసీ చైర్మన్ వాసా దివాకర్, గోపాలకృష్ణ, బాలాజీ రెడ్డి, రాంబాబు, సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షంతో రైతుల గుండెల్లో పరిగెత్తిన రైళ్లు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలో బుధవారం రాత్రి ఆకస్మికంగా వర్షం కురవడంతో రైతులు పడరాని పాట్లుపడ్డారు. ఒక వైపుకుప్పలనూర్పుడిలు , మరొక వైపు కళ్ళాల్లో ధాన్యం,ఇంకొకవైపు ధాన్యం బస్తాలనెట్లు.... ప్రస్తుతం గ్రామాల్లో పరిస్థితి ఇలా ఉండడంతో బుధవారం రాత్రి నుంచి వాతావరణం మారిపోయి సుమారు మూడు మిల్లీమీటర్ల వర్షం కురవడంతో రైతులు వాటిని భద్రపరుచుకోవటానికి పడరానిపాట్లు పడ్డారు. అప్పటికప్పుడు పరదాల కోసం పరిగెత్తి తెచ్చి కప్పుకుని ఊపిరి పీల్చుకున్నారు. గురువారంనాడు కూడా వాతావరణం మబ్బుగానే ఉండటంతో రైతులు కోప్పనూర్పిడిపనులకు పులిస్టాప్ పెట్టి ధాన్యాన్ని తడవకుండా కాపాడుకోవడానికి పరిమితమైనారు. రెండు మూడు రోజులు వర్షాలు పడతాయి అంటే వాతావరణ శాఖ పేర్కొనడంతో ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో రైతులు కొట్టుమిట్టాలాడుతున్నారు. కాగా ఈ వర్షం ఆరుతడి పంటలైన మినుము, పెసర, మొక్కజొన్న, జనుము లతోపాటు, వాణిజ్యపైరులకు కాసింత ఊపిరి పోసింది.

జీఓ 1 రద్దు చేయాలి

విశాలాంధ్ర-అవనిగడ్డ: ప్రతిపక్షాల గొంతు నొక్కటం కోసం ప్రభుత్వం రాత్రికి రాత్రి జారీ చేసిన జీవో ను వెంటనే రద్దు చేయాలని జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణాజిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు పై జీవోల రూపంలో భంగం కలిగించడ సిగ్గు చేటన్నారు. ప్రజలు తరుపున ప్రతిపక్షలు పోరాటం చెయ్యటం తప్పా అని ప్రశ్నించారు. శాంతియూతంగా, ర్యాలీలు, రోడ్డుషోలు, సభలు పెట్టుకోవటం, పాదయాత్రలు చేయటం కుదరదని, 1881 చట్టం, పోలీస్ సెక్షన్ 30 ఉపయోగించటం ప్రభుత్వ చేతగాని తనమని ఎద్దేవా చేశారు. సభలలో ప్రజలు ప్రాణాలు పోవటం బాధాకరమైన విషయం.ప్రభుత్వం ప్రతిపక్ష సభలు జరుగుతున్నప్పుడు పోలీస్ సెక్యూరిటీ ఇవ్వటం దర్మం. ప్రభుత్వం తగిన సెక్యూరిటీ ఇవ్వక పోవటం వలన ప్రజలు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు.

దళిత సర్పంచ్ పై వివక్ష తగదు-మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దోవా గోవర్ధన్

విశాలాంధ్ర-అవనిగడ్డ: మోపిదేవి మండలం కోకిలగడ్డ గ్రామ సర్పంచ్ దిడ్ల జానకి రాంబాబును అవమానించిన తీరు విచారకరమని, ఒక దళిత సర్పంచ్ పై అంతటి వివక్ష తగదని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దోవా గోవర్ధన్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దళిత సర్పంచ్ పి అవమానించిన తీరు భారత రాజ్యాంగ ఉనికికే తీవ్ర విఘాతం అన్నారు. గ్రామ సర్పంచిని అవమానపరిస్తూ గ్రామ సెక్రెటరీ సచివాలయ సిబ్బంది పెన్షన్లు పంపిణీ చేసిన విధానాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఎక్కడా లేనివిధంగా గ్రామ సర్పంచ్ ల అధికారాలను విచ్ఛిన్నం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సచివాలయ వ్యవస్థతో గతంలో గ్రామ సర్పంచ్ కు ఉండే విలువలు కూడా లేకుండా చేశారని విమర్శించారు. గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులను సైతం దారి మళ్లించి గ్రామపంచాయతీల అభివృద్ధిని సర్పంచుల ఉనికిని సందిగ్ధంలో పడేసిన పాలన రాజ్యాంగ వ్యతిరేకమని అన్నారు. సచివాలయ గ్రామ వాలంటీర్ ఉద్యోగులను తమ రాజకీయ ప్రయోజనాలకు వినియోగించుకునేందుకు తీసుకువచ్చినట్టుగా ఉందని, ప్రభుత్వ ధనంతో తమ రాజకీయ అవసరాలు తీర్చుకునే కార్యకర్తలను ఏర్పాటు చేసినట్టుగా అనిపిస్తుందని అన్నారు. కోకిలగడ్డ గ్రామ సర్పంచ్ కి జరిగిన అవమానానికి క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని గోవర్ధన్ డిమాండ్ చేశారు.

చీకటి జీవోలను రద్దు చేయాలి

విశాలాంధ్ర-అవనిగడ్డ: ప్రతిపక్షాల గొంతు నొక్కేలా రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చీకటి జీవో ను వెంటనే రద్దు చేయాలని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేసింది. గురువారం ఉదయం స్థానిక పార్టీ కార్యాలయం నుండి ప్రధాన వీధుల్లో తిరుగుతూ నిరసన తెలిపారు.జీవో నెంబర్ 01 ను రద్దు చేయాలని, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి మద్దతుగా నినాదాలు చేస్తూ జీవో ప్రతులను దగ్ధం చేశారు.ఈ కార్యక్రమంలో కొల్లూరి వెంకటేశ్వరరావు, యాసం చిట్టిబాబు, ఘంటసాల రాజమోహన్రావు, విశ్వనాధుని మురళి,గుంటూరు వినయ్, దాసినేని శ్రీను, బర్మా శ్రీను, కొల్లూరి ఇమ్మానియేల్,, మొగల్ మురాత్, యలవర్తి చిన్న, చెన్ను గాంధీ, రేపల్లె అంకినీడు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌కి రాష్ట్రంలోకి వచ్చే అర్హత లేదు..

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : ఆంధ్రప్రదేశ్ లోకి భారత్ రాష్ట్రీయ సమితి (బి.ఆర్.ఎస్) పార్టీ వచ్చే అర్హత లేదని ఆంధ్ర యునైటెడ్ ఫ్రంట్ (ఏ.యు.ఎఫ్)కన్వీనర్ మేడా శ్రీనివాస్ తెలిపారు.గురువారం గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రాన్ని ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి విడిపోవడానికి కారణమైన కేసీఆర్ ఏ మొహం పెట్టుకొని రాష్ట్రంలోకి ప్రవేశిస్తున్నామని చెప్తారని ప్రశ్నించారు.ఆ పార్టీకి ఒక అజెండా అంటూ లేదని కేవలం ప్రజల సెంటిమెంట్,విద్వేషాలను రెచ్చగొట్టి పుట్టుకొచ్చిన పార్టీ అన్నారు ఆంధ్ర-తెలంగాణ ప్రజలు ఎంతో సామరస్యంగా కొనసాగుతున్న సమయంలో ఆంధ్ర వాళ్ళు తెలంగాణను దోసుకుంటున్నారంటూ విద్వేషాలను రెచ్చగొట్టి విడిపోవడానికి కారణమయ్యారన్నారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చాక కూడా అక్కడ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు.బంగారు తెలంగాణ అని ఒకసారి ,అమరవీరుల త్యాగాలను ఫలితమే తాను అని అంటూ కల్లబొల్లి మాటలతో మోసం చేస్తున్నారన్నారు.మరోపక్క ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్టు పూర్తి కాకుండా అడుగుఅడుగునా అడ్డుకుంటున్నారన్నారు. పోలవరంపూర్తి అయితే తెలంగాణకు అన్యాయం జరుగుతుందని విష ప్రచారం చేస్తున్నారన్నారు.అలాగే బచావత్ ట్రిబనల్ ఇచ్చిన ఆదేశాలను కూడా వ్యతిరేకిస్తూ నీటి వాటాలను చెరిసగమంటూ మాట్లాడుతున్నారన్నారు. ఆనాడు ఆంధ్ర ప్రజలను ఇష్టం వచ్చినట్లు దూషించడమే కాకుండా అనరాని మాటలను అన్నారన్నారు.అటువంటి కెసిఆర్ తన సునక బుద్ధిని మరల ఆంధ్రాలో ఏ విధంగా రాజకీయాలు చేస్తారని ప్రశ్నించారు.మరోపక్క విభజన హామీలను కూడా అడ్డుకున్న విషయం ప్రజలు మర్చిపోలేదన్నారు. ఉమ్మడి రాజధానిగా ఉన్న హైదరాబాదు నుండి పన్నుల రూపంలో వచ్చే డబ్బులను కూడా మనకు ఇవ్వకుండా మోసం చేస్తున్నారన్నారు.అలాగే లక్ష 48 కోట్లు విలువగల ఉమ్మడి ఆస్తులు ఉన్నాయని వాటిని పంచకుండా మోసం చేస్తున్నారన్నారు.ఇటువంటి వ్యక్తి పార్టీ ఏపీలో ప్రవేశించడానికి వీల్లేదన్నారు.ఆ పార్టీలో చేరుతున్న నాయకులు ఆంధ్ర ప్రజలకు కేసిఆర్ చేసిన వ్యాఖ్యలకు,మోసాలకు క్షమాపణ చెప్పించిన అనంతరమే వాళ్ళ పార్టీలో చేరాలని డిమాండ్ చేశారు.జర్నలిస్ట్ నాయకులు చెవుల కృష్ణాంజనేయులు మాట్లాడుతూ ఏ రాజకీయ పార్టీ అయినా ఎక్కడైనా పోటీ చేసే అవకాశం ఉందని అయితే కేసీఆర్ పార్టీ మాత్రం ఏపీలో పోటీ చేసే అర్హత లేదన్నారు. ఏపికి చెందిన కొంతమంది హైదరాబాదులో రియల్ ఎస్టేట్ వ్యాపారాలు నిర్వహించే వారిని భయపెట్టించి ఏపీలో పార్టీని విస్తరించాలని కుట్ర చేస్తున్నారన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఆంధ్రావాళ్లను ఎంత హీనంగా మాట్లాడారో ప్రజలు మర్చిపోలేదన్నారు. తన పార్టీ అధికారంలోకొస్తే విశాఖ ఉక్కును జాతీయం చేస్తామని చెబుతున్నారని అయితే తెలంగాణ ఉద్యమ సమయంలో అమరవీరులకు ఇచ్చిన హామీలు,బంగారు తెలంగాణ వంటిది చేయకుండా ఇక్కడ ఇటువంటి మాట్లాడటం దెయ్యాలు వేదాలు వర్ణించినట్టుగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ సినీ నటులు రాంకి,బేతు రామ్మోహన్, పణిరాజ్, అత్తిలి రాజు, తదితరులు పాల్గొన్నారు.